తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
బుధవారం
27 ఆగస్టు 2025
పేజీలు : 10

## తక్కువ ధరలో నాణ్యమైన ఇసుక సరఫరా

◆ దళారుల జోక్యం లేకుండా సాండ్ బజార్ నుండి ఇసుకను సరఫరా

◆ అందోల్‌లో సాండ్ బజార్ ప్రారంభోత్సవం ◆ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ





**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 26 (జనం సాక్షి)**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నాణ్యమైన ఇసుకను అందించటమే లక్ష్యంగా సాండ్ బజార్‌ల ఏర్పాటు చేయడం జరిగిందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

సంగారెడ్డి జిల్లా పరిధిలో,ఆందోల్ నియోజకవర్గంలో, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగుపేట - జోగిపేట చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాండ్ బజార్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన ఇసుకను సరసమైన ధరలో అందించడం



ప్రభుత్వ ప్రాధాన్య కర్తవ్యం అన్నారు. దళారుల బెడద లేకుండా, పారదర్శక పద్ధతిలో, నేరుగా ప్రజలకు ఇసుక అందించేందుకు ప్రభుత్వం సాండ్ బజార్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఇసుక తరలింపు వాహనాలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో సాండ్ బజార్లు,ఆందోల్ నియోజకవర్గం సహా జిల్లాలో ప్రతి 20 కిలోమీటర్ల పరిధిలో ఒక సాండ్ బజార్ ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీని వలన ప్రజలు తక్కువ దూరంలోనే అవసరమైన ఇసుకను సులభంగా పొందగలరని ఆయన పేర్కొన్నారు. ఇళ్ల నిర్మాణం, ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా *మిగతా 2లో..*



## ఏసీబీకి చిక్కిన మద్దూరు ఉపాధి హామీ ఈసీ

**చేర్యాల/మద్దూరు ఆగస్టు 26 (జనంసాక్షి) :**

సిద్దిపేట జిల్లా మద్దూరు మండల పరిషత్ కార్యాలయంలోని జాతీయ ఉపాధి హామీ పథకం ఇంజనీరింగ్ కన్సల్టెం ట్ (ఈసీ) బండకింది పర్శరాములును ఫిర్యాదారుడు తన కొలతలను ధ్రువీకరించి బిల్లులు ఆమో దం చేయడం కోసం అధికా రిక సాయం చేయడానికి ఈసిని ఆశ్రయి ంచగా బాధితుడు డబ్బులు ఇవ్వడానికి అంగీకరించడంతో వెంటనే ఏసీబీకి ఆశ్రయించగా రూ. 11, 500 లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధి కారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. వెంటనే అవినీతి అధికారిని హైదరాబాదులోని నాంపల్లి ఎస్పీఈ, ఏసీబీ ప్రత్యేక న్యాయమూర్తి ముందు హాజరు పరిచినట్లు తెలిపారు.



## యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లా కలెక్టర్‌లు, ఎస్‌పిలకు సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి**

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 26 (జనం సాక్షి):**

వ్యవసాయ సీజన్ పూర్తి అయ్యే వరకు యూరియా సరఫరాపై జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలు ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రావు అధికారులు ఆదేశించారు. మంగళవారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సంబంధిత శాఖ అదికారులతో సమీక్ష సమావేశం. ఈ సమావేశంలో జిల్లాల వారీగా పంటల సాగు అంచనా, సాగు అయిన పంటల వివరాలు, యూరియా ఇండెంట్, స్టాక్ లభ్యత, సరఫరాపై తీసుకున్న చర్యలు సంబందిత కలెక్టర్లు వివరించారు. ఈ సందర్బంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. కేంద్రం నుండి 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉండగా.. ఇప్పటివరకు 5.72 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చిందని ఇంకా సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నులు రావాల్సి ఉందన్నారు. *మిగతా 12లో..*



## మొక్కలు నాటడం ప్రతిఒక్కరి బాధ్యత

**సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్**

**సంగారెడ్డి టౌన్ ఆగస్టు 26 (జనం సాక్షి)**

కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరు తోడ్పడాలని ప్రతి ఒక్కరూ చెట్లను నాటి కాలేశాన్ని తరిమికొట్టాలని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. మంగళవారం సంగారెడ్డి పట్టణంలోని వన మహో త్సవం సందర్భం గా సంగారెడ్డి పట్టణంలోని 31 ,32వ వార్డులో మొక్కలను ప్రజలకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అని అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. కాలుష్య నియంత్రణకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా చెట్లు నాటాలని కార్యక్రమంలో మాజీ సీబీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామప్ప కాసాల బుచ్చిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, విఠల్ రెడ్డి, బత్తుల శ్రీనివాస్, నవీన్,వార్డు మహిళలు పాల్గొన్నారు.

## ఖిల్లాలో సమీకృత కూరగాయల మార్కెట్

**ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**వనపర్తి బ్యూరో, ఖిల్లా ఘనపురం, ఆగస్టు 26, (జనం సాక్షి)**

ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ భవనం వెనుకాల కోటి 90 లక్షలతో నిర్మించిన సమికృత కూరగాయల మార్కెట్‌ను మంగళవారం స్థానిక శాసన సభ్యులు తుడి మేఘా రెడ్డి చేతుల మీదుగా మార్కెట్ శిలా పలకం ప్రారంభోత్సవ కార్యక్యమం ఘనంగా నిర్వహి ంచడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మార్కెట్ ప్రాంగణంలో కూరగా యలు అమ్ముకునే స్టల్ దగ్గరకు వెళ్లి అందరిని పలకరించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సమికృత మార్కెట్‌లో దాదాపు 90 స్టాలకు పైగా ఏర్పాటు చేశారు.



**భక్తిని చాటుకున్న అక్షర పాఠశాల విద్యార్థులు**

**జడ్చర్ల, ఆగస్టు 26 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి పద్మావతి కాలనీలో గల అక్షర కాన్సెప్ట్ పాఠశాల విద్యార్థులు మంగళవారం గణపయ్య ఆకారంలో కూర్చుని తమ దైవ భక్తిని చాటుకున్నారు. వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ముందస్తు వేడుకలలో భాగంగా విద్యార్థులు బొజ్జ గణపయ్య ఆకారంలో కూర్చుని దైవ భక్తిని చాటుకొని జై బోలో గణేష్ మహరాజ్‌కి జై అంటూ నినదించారు. విద్యార్థులు ప్రదర్శించిన భక్తి పారవశ్యం తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులను అబ్బురపరిచింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం వినాయక చవితి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

## మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**రేవల్లి, ఆగస్టు 25 (జనంసాక్షి)**

గోపాల్ పేట్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మట్టి వినాయకులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుం దాం అని నినాదంతో పాఠశ ాల విద్యార్థులు, ఉపాధ్యా యుల ఆధ్వర్యంలో విద్యార్థు లు మట్టి వినాయకులను తయారుచేసి ఉపాధ్యాయులకు విద్యార్థులకు పంపిణీ చేశారు. చక్కగా తయారు చేసిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ, ఉపాధ్యాయ బృందం రమాదేవి, సునీత, చెన్న పద్మ, ప్రవీణ లక్ష్మి ,మహేశ్వరి పాల్గొన్నారు.

## శక్తి పీఠం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకుల వితరణ

**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలోనే శక్తి పీఠం శ్రీ సంత్ మఠ మూల మహా సంస్థానంలో మంగళవారం ఉచితంగా మట్టి వినాయకుల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ప్రథమంగా శక్తి పీఠం వ్యవస్థాపకులు డా,స్వామి శాంతానంద పురోహిత్ చేతుల మీదుగా వినాయకునికి తొలి పూజ నిర్వహించి విచ్చేసిన భక్తులకు వినాయకులను ఉచితంగా అందజేశారు. స్వామి శాంతానంద పురోహిత్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ మట్టి వినాయకులను ప్రతిష్టిద్దాం పర్యావరణాన్ని కాపాడు దాం అని భక్తులకు ఉపదేశం ఇచ్చారు.ఈ కార్యక్రమములో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు దోమ సుధాకర్, నంది రాజశేఖర్, నిత్యాన్నదాన సత్రం ప్రముఖ్ బుసమోళ్ల నర్సిరెడ్డి, శక్తి పీఠం ఇతర సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.




# న్యాయవాదికి రక్షణ చట్టం ద్వారానే న్యాయం

న్యాయవాద సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు




**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26(జనం సాక్షి):** రాష్ట్రంలోనే కాకుండా దేశవ్యాప్తంగా న్యాయా వాదులపై దాడులు రోజురోజుకు పెరిగిపోతు న్నాయని అటువంటి దాడుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవచపి న్యాయవాదులపై దాడులు జరగకుండా చూడాలని మహబూబ్నగర్ న్యాయవాద సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు అభిప్రాయపడ్డారు. కూకట్పల్లి న్యాయవాద సంఘంలో ఉన్నటువంటి న్యాయవాది చేస్తున్న విధులను అడ్డుకొని అతిపై అతనిపై విచక్షణ రహితంగా దాడి చేసినటువంటి సంఘటనకు నిరసనగా మంగళవారం న్యాయవాదులు వారి వారి విధులను బహిష్కరించారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రమే కాకుండా రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు విధులను బహిష్కరించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రతిరోజు న్యాయవాదుల పట్ల దాడులు పెరిగిపోతున్నాయని అటువంటి దాడులను అడ్డుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దీనికి రక్షణగా ప్రభుత్వం వెంటనే రక్షణ చట్టాన్ని రక్షణ చట్టాన్ని తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ న్యాయవాద సంఘం అధ్యక్షుడు చంద్రమౌళి, సీనియర్ న్యాయవాది ఎంపీ వెంకటేశులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని న్యాయవాద రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైనటువంటి న్యాయవాద వృత్తిలో ఉన్న న్యాయవాదుల పట్ల అమానిసంగా ప్రవర్తించడం సరికాదన్నారు. భవిష్యత్తులో నివాదులపై దాడులు జరగకుండా రాసిన బాధ్యత ప్రభుత్వాన్ని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కోశాధికారి వెంకట్రావు, కార్యవర్గ సభ్యులు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# తక్కువ ధరలో నాణ్యమైన ఇసుక సరఫరా




చూడటమే లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. సంగారెడ్డి జిల్లాలో సహజసిద్ధమైన ఇసుక రీచ్‌లు లేవు. ఈ కారణంగా ఇక్కడి ప్రజలు ఇప్పటివరకు అధిక ధరలకు, మధ్యవర్తుల ద్వారా ఇసుక కొనుగోలు చేయవలసి వచ్చేది. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం తెలంగాణ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీజీఎండీసీ) ఆధ్వర్యంలో సాండ్ బజార్లను ఏర్పాటు చేసిందన్నారు. ఇకపై లబ్ధిదారులు, గృహనిర్మాణదారులు తక్కువ ధరలో, నాణ్యమైన ఇసుకను ఈ బజార్ల ద్వారా పొందవచ్చని మంత్రి తెలిపారు.ఇసుక కొరత సమస్యకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయిందన్నారు. సాండ్ దళారుల బెడదను పూర్తిగా అరికట్టాలని మంత్రి స్పష్టం చేశారు. ఇసుక సరఫరా ప్రక్రియలో ఎవరైనా దళారుల మాదిరిగా వ్యవహరించినా, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనింగ్ కార్పొరేషన్, రెవెన్యూ, హౌసింగ్, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఇసుక సరఫరాను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రభుత్వం తరపున మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం లో ఇసుక కొరత సమస్య రాకూడదు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా, వారికి కావలసినంత ఇసుక సాండ్ బజార్లలో నిరంతరం అందుబాటులో ఉండే లా చర్యలు తీసుకోవాలి అని మంత్రి అధికారులను ఆదే శించారు. సాండ్ బజార్ల ఏర్పాటు వలన స్థానిక కార్మి కులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. చిన్న కాంట్రా క్టర్లు, మేస్త్రీలు కూడా నాణ్యమైన ఇసుకను సులభంగా పొందగలరని అధికారులు తెలిపారు. ఇసుక సరఫరా ఆన్‌లైన్‌లోనూ పర్యవేక్షణ జరుగుతుందని, ఎవరైనా అక్రమ రవాణా చేస్తే వెంటనే గుర్తించి చర్యలు తీసుకు ంటామని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎండిసి ఎండి భవేష్ మిశ్రా, జిల్లా అదనపు (స్థానిక సంస్థలు)కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా. మైన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రఘుబాబు,జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, మార్కెఫెడ్ డైరెక్టర్ శేరి జగన్ మోహన్ రెడ్డి, పిఏసిఎస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి, హౌసింగ్, రెవిన్యూ, పోలీస్ , వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సిరెడ్డికి ఘన నివాళి

తాత ఆశయాలు నెరవేరుస్తా : ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** మాజీ ఎమ్మెల్యే చిట్టెం నర్సి రెడ్డి జయంతి సందర్భంగా చిట్టెం నర్సిరెడ్డి గారి విగ్రహానికి పూలమాల వేసి ఘాట్ దగ్గర పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి, పీసీసీ సభ్యుడు చిట్టెం అభిజయ్ రెడ్డి,పార్టీ నాయ కులు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశా రు. నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పలు సమస్యలపై ఎమ్మార్వోకు వినతి పత్రం



**- రేవల్లి బిజెపి మండల అధ్యక్షులు బాలు నాయక్**

**రేవల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి)**

రేవల్లి మండల అధ్యక్షుడు బాలు నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ ఆదేశానూసారం రేవల్లి ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవల్లి మండల అధ్యక్షులు బాలు నాయక్ మా ట్లాడుతూ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా బండరాయపాకల, కొంకలపల్లి గ్రామాల భూ నిర్వాసితుల కు నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల ఇంచార్జి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు అవుతున్న గ్రామ స్థాయిలో సమస్యల కుప్పలుగా గ్రామాలు తయారయ్యాయని గ్రామాలలో సర్పంచులు లేక కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు కూడా వెనక్కి తిరిగి వెళ్లడం వలన ప్రజలను ఉపయో గపడడం లేదన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే మేఘారెడ్డి మండలాల్లో పర్యటించి వెళు తున్నారు తప్ప క్షేత్రస్థాయిలో పనులు ఏవి ప్రారంభం కాలేదని, మండలానికి రావడానికి సరైన బిటి రోడ్డు నిర్మాణాలు కూడా లేవని దానితో పాటుగా పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా భూ నిర్వాసితులకు ఇంకా చాలా మందికి లబ్ధి చేకూరలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని గుర్తు చేశారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ అజయ్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శిలు రాము తిరుపతి, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు జమ్ములు, బీజేవైఎం పరుశురాములు, మండల కోశాధికారి పవన్, ఉపాధ్యక్షుడు లింగస్వామి యాదవ్, రామకృష్ణ బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జీవో 93ను సవరించి కల్లుగీత సొసైటీలకే ఇవ్వాలి

**గీత కార్మికుల ఉపాధిని దెబ్బతీసే విధంగా నూతన మద్యం పాలసీ - కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్**

**సంగారెడ్డి,ఆగస్టు 26 (జనం సాక్షి)**
లిక్కర్ కంపెనీలకు, బడా వ్యాపారులకు లాభం చేకూర్చి లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిని రాష్ట్ర ప్రభుత్వం దెబ్బతీస్తుందని సంఘం అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని ప్రజాసంఘంల కార్యాలయంలో కల్లుగీత కార్మిక సంఘంనిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలొ అధ్యక్షులు ఆశన్న గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్యం పాలసీ లిక్కర్ కంపెనీలకు, బడా వ్యాపారులకు లాభం చేకూర్చి లక్షలాది మంది ఆధారపడి జీవిస్తున్న కల్లుగీత వృత్తిని దెబ్బతీస్తుంది అన్నారు. 15శాంతం గౌడ్ లకు రిజర్వేషన్ వల్ల కొంతమంది గౌడు లకు ఉపయోగపడుతుంది తప్ప కల్లుగీత వృత్తి చేసే వాళ్లకి ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం వల్ల గీత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారని కల్లుగీత కార్మిక సంఘం, గౌడ సంఘాలు ఆందోళన చేయగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ చొరవతో గత




టీఆర్ఎస్ ప్రభుత్వం గౌడులకు 15శాంతం రిజర్వేషన్స్ ఇచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గతంలో కంటే ఎక్కువ 25 శాతం ఇస్తామని చెప్పి ఎప్పటిలాగానే 15శాంతం ఇచ్చారన్నారు. జీవో నెంబర్ 93ను సవరించి ఇచ్చిన హామీ ప్రకారము 25 శాంతం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కల్లుగీత సొసైటీలకే ఇవ్వాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్, జిల్లా కార్యదర్శి ప్రసాద్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు రామ గౌడ్, నాగరాజుగౌడ్, శ్రీనివాస్ గౌడ్ హరీష్ గౌడ్ కృష్ణ గౌడ్ ప్రతాప్ గౌడ్ శ్రీధర్ గౌడ్ రంగా గౌడ్ లక్ష్మణ్ గౌడ్ నరసింహ గౌడ్ వెంకటేష్ గౌడ్ శివరాం గౌడ్, యాద గౌడ్ ,రవి గౌడ్ కుమార్ గౌడ్ గంగా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# మండల సమాఖ్య 8వ వార్షిక సర్వసభ్య సమావేశం

**ముఖ్యఅతిథిగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఫామ్ విభాగం డాక్టర్ తల్వార్ మల్లేశం**

**చిలప్ చేడ్,26ఆగస్టు జనంసాక్షి :** మండల సమైక్య 8వ వార్షిక సర్వసభ సమావేశం మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కే మమత ఆధ్వర్యంలో నిర్వహించడం ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఫామ్ విభాగం డాక్టర్ తల్వార్ మల్లేశం హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ మండలానికి 250 బ్యాక్ యాడ్ పౌల్ట్రీ, 3 గొర్రె పొట్టేలు పెంపకం యూనిట్లు మంజూరు కావడం జరిగిందని తెలిపారు. కాబట్టి మండలంలో ఆసక్తిగల మహిళలు ఈ యూనిట్లని తీసుకొని లబ్ధి పొందాలని కోరడం జరిగింది. మండల సమాఖ్య అధ్యక్షురాలు కే మమత ఆధ్వర్యంలో మండల సమాఖ్య సర్వసభ్య సమావేశం నివేదిక చదివి గత ఆర్థిక సంవత్సరంలో సాధించిన ప్రగతి మరియు రాబోయే సంవత్సరం ప్రణాళిక రెండు చదివి వినిపించి, గత సంవత్సరం లాభం 1,08,396 లు తెలిపి సభ్యుల ఆమోదం పొందారు. అదేవిధంగా మండలంలో ఉన్నటువంటి వివిధ కీలక అంశాల పైన తీర్మానం కూడా చేయించడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఎం నాన్ ఫామ్ యాదయ్య గారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ఎంటర్ప్రైజెస్ సభ్యులందరికీ ఉద్యం ఆధార్ రిజిస్ట్రేషన్ చేయించాలి తద్వారా వారికి బ్యాంకు నుండి లబ్ధి పొందడానికి అది దోహదపడుతుందని తెలియజేశారు. అదేవిధంగా నిరుద్యోగులకు డిఈఈటి తెలంగాణ యాప్ డౌన్లోడ్ చేసుకుని తద్వారా ఉద్యోగాలు పొందడానికి మార్గం సుగమం అవుతుందని మహిళలకు తెలియజేశారు. ఈ సందర్భంగా గత ఆరు సంవత్సరాలుగా చిలప్ చేడ్ మండలంలో ఏపిఎంగా పనిచేసే బదిలీపై వెళ్తున్న శ్రీమతి ప్రేమలత రాజశేఖర్ , సీసీలు వరలక్ష్మి, పురుషోత్తం, వెంకటలక్ష్మి, నర్మద లకి మహిళా సంఘాలు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ లు డాక్టర్ తల్వార్ మల్లేశం యాదయ్య శ్రీనిధి ఆర్ యం గంగారం , అసిస్టెంట్ మేనేజర్ పరమేశ్వరి, డీఎంజీ దత్తాత్రి, ఏపిఎం గౌరీ శంకర్,ప్రేమలత, డిసిసిబి కౌడిపల్లి ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, సీసీలు వరలక్ష్మి పురుషోత్తం, వెంకటలక్ష్మి,నర్మద, అకౌంటెంట్ మానస, మండల సమాఖ్య అధ్యక్షులు మమత, మాధురి, అంజలి, లక్ష్మి, వీరమని, మాధవి, రేణుక, రమణి, గ్రామ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీ వందన ఆసుపత్రిలో అరుదైన వీ-బిఏసి డెలివరి



**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి) :**
సిద్దిపేట పట్టణంలోని శ్రీవందన మెటర్నిటి ఆసుపత్రిలో అరుదైన వీ-బీఏసి డెలివరీ చేయడం జరిగిందని ఆసుపత్రి గైనకాలజిస్ట్ డాక్టర్.వందన బొజ్జ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ వందన బొజ్జ మాట్లాడుతూ.. ఒకసారి మహిళకు మొదటి కాన్పు లో సిజేరియన్ అయిన తర్వాత దాదాపుగా రెండవ డెలివరీలో నార్మల్ కాదని ప్రజల్లో అపనమ్మకం ఉందని.. కానీ అలాంటి అనుమానాలను పటా పంచలు చేస్తూ నార్మల్ డెలివరీ చేసి నిరూపించడం జరిగిందని తెలిపారు. ఈ నార్మల్ డెలివరీ విజయవంతంగా చేయబడి తల్లి, బిడ్డ క్షేమంగా ఉన్నారని వైద్యురాలు వందన తెలిపారు. సిజేరియన్ తర్వాత నార్మల్ డెలివరీ చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయి, మళ్లీ సిజేరియన్ చేస్తే ఎలాంటి ఇబ్బందులు ఉన్నాయో డాక్టర్ వందన వివరించారు. ప్రయివేటు ఆసుపత్రిలో అసలు నార్మల్ డెలివరీ చేయరనే అపవాదు ఉందని, కానీ శ్రీ వందన ఆసుపత్రిలో రెండు వారాల్లో 7 నార్మల్ డెలివరీలు విజయ వంతంగా చేయడం జరిగిందన్నారు. తమ ఆసుపత్రిలో అన్ని రకాల కాన్పులు, పెయిన్ లెస్ నార్మల్ డెలివరీలు, గర్భసంచి ఆపరేషన్ లు, ట్యూబెక్టమీ చేయబడునని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఓటి అసిస్టెంట్ రమేష్, స్టాఫ్ మేనేజ్మెంట్ నాగరాజు, కృష్ణమోహన్ పాల్గొన్నారు.



# ఆంబోదరుడి ఆకారంలో విద్యార్థుల ప్రదర్శన

**సంగారెడ్డి, ఆగస్టు 26 (జనం సాక్షి)**
మునిపల్లి మండలంలోని తాటిపల్లి యునైటెడ్ పాఠశాల విద్యార్థులు వినూత్నంగా లంబోదరుడి ఆకా రంలో ప్రదర్శన చేశారు. వినాయక చవితి సందర్భంగా మంగళవారం విద్యార్థులు పాఠశాలలో వినాయకుడి ఆకారం వచ్చేలా ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా యునైటెడ్ పాఠశాల కరస్పాండెంట్ తాటిపల్లి మల్లేశం మాట్లాడుతూ... పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు వినూత్నంగా కార్యక్రమం చేపట్టాలని ఉద్దేశంతో వినాయక చవితి పురస్కరించుకొని విద్యార్థులంతా కలిసి గణపతి ఆకారం ప్రదర్శించి అందరినీ మెప్పించారన్నారు. ప్రతి ఒక్కరు మట్టి వినాయకులను ప్రతిష్టించి పర్యావరణానికి కాపాడాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- తహశీల్దార్‌కు బిజెపి వినతి**

**మాగనూర్ (జనం సాక్షి):** భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన మాగనూర్ మండల రైతులను నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని బీజేపీ ఉమ్మడి మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండల తహసీల్దార్ సురేష్‌కు వినతి పత్రం సమర్పించారు. మండలంలో అధిక వర్షపాతం వల్ల పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకుని ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు యాసంగి వరి రైతులకు క్వింటాలకు 500 బోనస్ వెంటనే రైతులకు జమ చేయాలని వినతి పత్రం లో కోరారు.ఈ కార్యక్రమంలో మాగనూరు కృష్ణ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప, మాజీ మండల అధ్యక్షులు జయానంద్ రెడ్డి, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కనకరాజు జిల్లా కౌన్సిల్ సభ్యులు వాకిటి మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి కరిమని తిమ్మప్ప మండల కార్యవర్గ సభ్యులు కోల్పూర్ మహేష్ శ్రీపాద పెద్ద తిమ్మప్పపోళ్ల వెంకటప్ప, సింగల్ విండో డైరెక్టర్ భీమేష్ జి బుగ్గప్ప, పి నర్సింలు జి కిష్టప్ప, రాజు,కేశవరెడ్డి, కొత్తపల్లి బంగి అశోక్,రవి తదితరులు పాల్గొన్నారు.



# మల్టీ పర్పస్ షడ్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్ బ్యూరో**

**ఆగష్టు 26(జనం సాక్షి):**
మహబూబ్ నగర్ నియోజకవర్గం హన్వాడ మండలం లోని అంబటోని పల్లి గ్రామంలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర 10 లక్షల రూపాయల ముడా నిధులతో నిర్మించనున్న మల్టీ పర్పస్ షెడ్ నిర్మాణపు పనులకు గ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు ఆయన శ్రీ ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్ పి వెంకటేష్, సురేందర్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, క చెన్నయ్య, నవనీత, టంకర కృష్ణయ్య యాదవ్, కురుమయ్య, పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి శివ ప్రసాద్ గౌడ్, సాయి శ్యామ్ రాజీనామా



**నంగునూర్,ఆగస్టు 26 (జనం సాక్షి)**
నంగునూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గోనెపెల్లి శివప్రసాద్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాయి శ్యామ్ మంగళవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. విలేకరుల సమావేశంలో శివ ప్రసాద్ గౌడ్, సాయి శ్యామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీలో చేరడం జరిగిందని, ప్రతి క్లిష్ట పరిస్థితిలోనూ పార్టీ ప్రయోజనాల కోసం కష్టపడి పని చేయడం జరిగిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎవరెవరో పార్టీలో చేరి నిజమైన కార్యకర్తల కష్టాన్ని దోచుకొని పదవులు పొందుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడే కార్యకర్త కు గుర్తింపు లేకపోవడంతో అసంతృప్తితో కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నామని అన్నారు. తదుపరి కార్యాచరణ త్వరలో వెల్లడిస్తామని అన్నారు.



## పనుల జాతర ప్రారంభంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

**రాజాపూర్, ఆగస్టు 26,(జనంసాక్షి) :** గుండ్ల పొట్లపల్లి గ్రామంలో సీసీ రోడ్డు ప్రారంభం, అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా విచ్చేసిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మొదటగా సీసీ రోడ్డు ప్రారంభించారు. అనంతరం అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ 17.50 లక్షల సీసీ రోడ్డు ఏర్పాటు తో గ్రామ ప్రజలకు అందుబాటులో కి వచ్చిందని, వర్షాలు పడితే బురద గుంతల తో ఇబ్బంది లేకుండా ఈరోజు సీసీ రోడ్డు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. 12 లక్షల నిధులతో అంగన్వాడీ భవనం నిర్మాణం తో చిన్నారువకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, శ్రీనివాస్ నాయక్, శంకరయ్య, బాలు,నర్సింహులు, శ్రీశైలం, గోవర్ధన్ , అంగన్వాడి టీచర్లు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనం సాక్షి విలేకరికి మాతృ వియోగం

**- సంతాపం తెలిపిన నాయకులు**



**మాగనూర్ (జనం సాక్షి):** కృష్ణా మండల జనం సాక్షి విలేకరి సురేష్ సర్జన్ తల్లి మంగళవారం అకాల మరణం చెందారు. ఈ వార్త విని గుడేబల్లూర్ లో ఆమె పార్థివ దేహానికి పుల మాల వేసి వివిధ పార్టీల నాయకులు నివాళులు అర్పించి సంతాపం తెలిపారు.విలేకరి సురేష్ సజ్జన్ ను కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణా మండల బిఆర్ఎస్ యువ నాయకుడు శివరాజ్ పాటిల్ బిజెపి ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లె నరసప్ప, ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శి కరిమేని తిమ్మప్ప, గుడెబళ్లూరు గ్రామ నాయకులు సంతపం తెలిపారు.

## వినాయక ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- అధికారులకు ఎమ్మెల్యే ఆదేశం**

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**
నారాయణపేట పట్టణంలో ప్రతిష్టాత్మకంగా జరిగే వినాయక ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఎమ్మెల్యే చిట్టెం పర్నికారెడ్డి ఆదేశించారు. సందర్భంగా ఎమ్మెల్యే పట్టణంలో గణేష్ మార్గం గుండా నడుచుకుంటూ పరిస్థితులను గమనించారు.నేటి వినాయక ప్రతిష్టాపనతో మొదలై నిమజ్జనం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరమ్మతుల పై పాత బస్టాండ్ నుండి స్వయంగా గణేష్ మార్గ్ వీధుల గుండా పర్యటిస్తూ మార్గం గుండా ఉన్న విద్యుత్ వైర్లను కేబుల్ వైర్లను మార్గం మధ్యలో కాకుండా ఇరువైపులా వన్ సైడ్ వెళ్లేలా చూడాలని ఎలక్ట్రిసిటీ ఏఈ నీ ఆదేశించారు.మున్సిపాలిటీ కమిషనర్ సిబ్బంది గుంతల మాయమైన రోడ్లను మరమ్మతు చేయాలని తెలిపారు. ఈ మార్గం గుండా ఇళ్ల నిర్మాణం కోసం పెట్టుకున్న ఇసుకను, ఇటుకలను రాళ్లను తొలగించేలా చేయా లని ఆదేశాలిస్తూ 31 లేదా సెప్టెంబర్ ఒకటిన పూర్తిచేయాలని తిరిగి మరోసారి పర్యవేక్షిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ సదా శివారెడ్డి,మాజీ చైర్మన్ లు నాగరాజ్ సరాఫ్,బండి వేణుగోపాల్,పట్టణ అధ్యక్షుడు సలీం ఇతర నాయకులు,అధికారులు పాల్గొన్నారు.




# వందేహం.. గణనాయకమ్ !!

- విభిన్న రూపాలలో కొలువైన వినాయకుడు
- వాడవాడలా సిద్ధమైన వినాయక మండపాలు
- ఇప్పటికే మండపాలకు చేరుకున్న వినాయక విగ్రహాలు
- విద్యుత్ దీపాలతో వీధులన్నీ ముస్తాబు
- పూజా సామాగ్రి కొనుగోళ్లతో మార్కెట్ లో సందడి
- మట్టి విగ్రహాలు వాడాలంటున్న పర్యావరణ వేత్తలు
- వినాయక పూజల వెనుక శాస్త్రీయ కోణం
- నిబంధనలను పాటించాలంటున్న పోలీస్ శాఖ
- 27 నుంచి ప్రారంభం కానున్న నవరాత్రి ఉత్సవాలు








**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 26 (జనం సాక్షి)**
వినాయకుడు, విఘ్నేశ్వరుడు, లంబోదరుడు, గణనాథుడు, గణపతి ఇవన్నీ ఆయన పేర్లే. ఏ పూజ చేయాలన్నా..కార్యక్రమాలు నిర్వహించినా.. శుభకార్యాలు జరిగినా తొలుత ఆయన పూజ చేయాల్సిందే.. ఆది దంపతులైన పార్వతీ, పరమేశ్వరుల ముద్దుల పుత్రుడు, విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుడు జన్మదినం వినాయక చవితి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు సంగారెడ్డి జిల్లా వాసులు సిద్ధమయ్యారు. ఏ వాడ చూసినా వినాయకుడి పాటలే, వినాయకుడి విగ్రహాలే. అందరికీ శుభాలు చేకూర్చే వినాయకుడి పండుగకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జరగాలని జిల్లా యంత్రాంగం పటిష్టమైన ఏర్పాట్లను చేపట్టింది. ఈ నెల 27 నుంచి జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో 9 రోజుల పాటు గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి.

**తొలిపూజలు అందుకునే విఘ్నాధిపతి విఘ్న వినాయకుడు**

హైందవ సాంప్రదాయంలో విఘ్నాలను హరించే నాయకుడు వినాయుడు. 'వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ నిర్విఘ్నం కురిమే దేవ సర్వకార్యేశు సర్వదా' అని మననం చేసుకుంటూ తొలిపూజలు అందుకునే విఘ్నాధిపతి విఘ్న వినాయకుడు. భాద్రపద మాసం శుక్లపక్షం చవితినాడు వినాయకుని జన్మదినంగా భావించి వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో నిర్వహించుకుంటాము. గణపతికి ఎనిమిది ఒత్తుల దీపం పెట్టి, ఎనిమిది కొబ్బరికాయలు నివేధించాలని శాస్త్రాలు చెబుతాయి. కొబ్బరి నూనెతో దీపాలు పెట్టడం శ్రేష్టం అంటారు. పూజలో 21 గరికలు, 21 పత్రాలు, 21 ఉండ్రాళ్లు నివేదన చేయాలి. వినాయక చవితికి వాడవాడలా వినాయక మండపాలు భక్తులు సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే వినాయకులు మండపాలకు చేరుకున్నారు. కానీ పూజా సామాగ్రికి విపరీతమైన గిరాకీ ఉంది. పూజా సామాగ్రి కొనుగోళ్లతో మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. వ్యాపారులు పూజా సామాగ్రి ధరలను విపరీతంగా పెంచారు. చిన్న చిన్న వినాయక విగ్రహాల ధరలు సైతం అమాంతంగా పెంచేశారు.



**వినాయక పూజల వెనుక శాస్త్రీయ కోణం**

సాధారణ పండుగలకు భిన్నంగా వినాయక చవితి పండుగ వస్తుంది. ప్రకృతి పరమైన పండుగ కావడంతో చిన్నా పెద్ద తారతమ్యం లేకుండా కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారు. అయితే ఈ పండుగ వెనుక శాస్త్రీయ కోణం దాగి ఉంది. సాధారణంగా దేవతలకు చందన ఫల పుష్పాలతో పూజిస్తుంటారు. అయితే విఘ్నాలకు అధిపతి అయిన వినాయకుడిని మాత్రం ఆకులు, అలమలతో పూజిస్తుంటారు. దీని వెనుక కారణం లేకపోలేదు.... పురాణాలలో వినాయక ఉద్భవం గురించి ఎన్నో కథలు ఉన్నా.. వాస్తవానికి లోతుగా అధ్యయనం చేస్తే మానవాళికి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించే విధంగా ఈ పండుగ ఆచరణ రూపొందించినట్లు తెలుస్తోంది. వేసవి కాలంలో సహజంగా చెరువుల్లో పూడిక తీస్తుంటా రు. ఆ మట్టితో వినాయక ప్రతిమలు తయారు చేసి.. వాటిని భాద్రపద మాసంలో కొలువుదీర్చి పూజించి, అనంతరం నిండు కుండలా తొణికి సలాడుతున్న చెరువుల్లో నిమజ్జనం చేస్తుంటారు. ఇలా చేయడం వల్ల చెరువుల్లో పూడిక రూపంలో తీసిన మట్టి తిరిగి చెరువుల్లోనే చేరుతుంది. వినాయకుడిని పూజించే ఆకులు, ఆలములు అటవీ ప్రాంతం నుంచి సేకరిస్తుంటారు. వీటన్నింటిలో సహ జంగానే అనేక ఔషధ గుణాలుంటాయి. వీటిని నిమజ్జనం చేయడం వల్ల నీరు శుద్ధి అవు తుంది. గరిక అంటే పరకపుల్ల. హీనమైన జీవితాలను పరకపుల్లలతో పోలుస్తారు. జీవితం అలా కాకుండా సమృద్ధి అయిన సిరిసంపదలను ఒసగమంటూ గణనాథుడిని ప్రార్థిస్తూ గరికను పూజల్లో చేర్చారు.

# కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 26 (జనం సాక్షి)**
హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై జరిగిన దాడిని ఖండిస్తూ గద్వాల న్యాయవాదులు మంగళవారం తమ విధులను బహిష్కరించారు. అనంతరం కోర్టు వెలపల గుమిగూడి తమ నిరసనను వ్యక్తం చేసారు. న్యాయవాదులపై రోజు రోజుకు దాడులు పెరుగుతడటం పట్ల తమ ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే న్యాయవాదుల రక్షణ చట్టాన్ని రూపొందించి దోషులకు కఠిన శిక్షను పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కావలి నరసింహులు, ఉపాధ్యక్షులు ఎండి ఖాజ మహినుద్దీన్, మాజీ అధ్యక్షులు ఇస్మాయిల్, సుధాకర్, ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నల్లబోతుల విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వలస సహాయ కేంద్రం సేవలు సద్వినియోగం చేసుకోవాలి

## కోస్గిలో ఎంఆర్‌సీని ప్రారంభించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణ పేట జిల్లా కోస్గి పట్టణంలో ఏర్పాటు చేసిన వలస సహాయ కేంద్ర సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. అంతర్జాతీయ వలస సంస్థ, ఆహార వ్యవసాయ సంస్థ సంయుక్తంగా కలిసి మైగ్రేషన్ మల్టీ పార్ట్ నర్ ట్రస్టు ఫండ్ అలాగే రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంస్థ ఆధ్వర్యంలో కోస్గి పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోని నమూనా ఇందిరమ్మ గృహంలో( మోడల్ ఇందిరమ్మ ఇల్లు) ఏర్పాటు చేసిన వలస సహాయ కేంద్రాన్ని, కేంద్రానికి సంబంధించిన మొబైల్ వ్యాన్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ వర్కర్స్ వెల్ఫేర్ ట్రస్ట్, వాసన్ సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని నిజామాబాద్, నారాయణ పేట జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ వలస సహాయ కేంద్రాలను ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ ప్రాజెక్టులో భాగంగా వాతావరణ మార్పుల వల్ల కలిగే వైపరిత్యాలను తట్టుకునేందుకు, గ్రామాలలోని వలస కుటుంబాలకు, ఆయా కుటుంబాల మహిళలు, యువత కు వ్యవసాయ, వ్యవసాయేతర జీవనోపాధులను మెరుగు పర్చుకునేందుకు అవసరమైన శిక్షణలు, నైపుణ్యాలు ఇవ్వడం జరుగుతుందని, అలాగే సురక్షితమైన క్రమబద్ధమైన వలసల గురించి వారి మానసిక శ్రేయస్సు గురించి అవగాహన, మార్గదర్శకం, సలహాలు సంప్రదింపుల సేవలను వలస సహాయ కేంద్రం ద్వారా పొందవచ్చని కలెక్టర్ వివరించారు. వలస సహాయ కేంద్రానికి అనుబంధంగా వలస సహాయ కేంద్రం( మారుమూల గ్రామాలకు సమాచారం, అవగాహన కోసం) మొబైల్ వ్యాన్ ఉపయోగపడుతుందన్నారు. వలస సహాయ కేంద్రం, మొబైల్ వ్యాన్ సేవలతో పాటు కేంద్రానికి అనుబంధంగా ప్రవాసీ కౌన్సిలింగ్ సెంటర్ కు టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1800-599-1393 పని చేస్తుందని ఆమె తెలిపారు. జిల్లాలోని కోస్గి మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారని చెప్పారు. రెండేళ్ల పాటు ఈ వలస సహాయ కేంద్రం సేవలు అందుతాయని చెప్పారు. గత ఫిబ్రవరి లో జిల్లాలో వలసల గురించి తెలుసుకునేందుకు జపాన్‌కు చెందిన ఓ సంస్థ సభ్యులు నారాయణపేట కు వచ్చారని ఆమె గుర్తు చేశారు. జిల్లాలో వలసల నివారణకు ఇలాంటి పెద్ద పెద్ద ప్రాజెక్టులు మరెన్నో రావాలని తద్వారా వలసలు లేని జిల్లాగా నారాయణపేట మారాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ వార్ల విజయకుమార్, డీఆర్‌డీఏ మొగులప్ప, తహసిల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు మాట్లాడుతూ ఇలాంటి ప్రాజెక్టులు జిల్లాకు ఎన్నో రావాలని, వాటి ద్వారా జిల్లాలో వలసలు పూర్తిగా నివారించబడాలని అన్నారు. వలస సహాయ కేంద్రం టోల్ ఫ్రీ నంబర్‌ను విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్వాహకులను కోరారు. కేంద్రానికి తమ వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఓఎం రాష్ట్ర సమన్వయకర్త జలజ, సహాయ సమన్వయకర్త మార్ష్ ఆశీర్, సంస్థ ఫీల్డ్ ఫెసిలిటెటవర్స్ పాల్గొన్నారు.

# హామీలను ఒక్కోటిగా అమలు చేస్తున్నాం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 (జనం సాక్షి):** దేశంలోని అన్ని రాష్ట్రాలోకెల్లా తెలంగాణ రాష్ట్రమే అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలంలోని ఎల్లంబాయి తాండాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ఖజానాకు పెద్ద గండి పెట్టిందని, అయినా ఎన్నికల సందర్భంగా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీలను ఒక్కోటిగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ భవనం దగ్గర నూతన బోర్ మోటార్ ను స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, తహసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపిడిఓ యశోద పిఆర్ డిఇ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# పండగలను శాంతియుతంగా జరుపుకోవాలి

## సిఐ రామ్ లాల్




**మక్తల్, ఆగస్టు 26 (జనంసాక్షి)** పండగలను శాంతియుతంగా జరుపుకోవాలని సిఐ రామ్ లాల్ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండగల సందర్భంగా సిఐ రామ్ లాల్ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల అదికారులు, హిందూ, ముస్లిం మత పెద్దలు, మంటపలా నిర్వాహకులతో శాంతి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి లు మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు, మిలాద్ ఉన్ నబి పండుగలను ప్రజలంతా కులమతాలకతీతంగా సామరస్యంగా శాంతియుతంగా జరుపుకోవాలని సిఐ తెలిపారు. మక్తల్ పరిధిలో ఎలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదే విధంగా తమ వంతుగా ఉత్సవ కమిటీలు ముఖ్య పాత్ర పోషించాలని, యువతకు పెద్దలు దిశా నిర్దేశం చేయాలని కోరారు. డీజే లకు అనుమతి లేదని ఎవరైనా డీజేలు పెడితే సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ఠమైన పోలీసు భద్రత ఉంటుంది, నిమర్జనం అయ్యే వరకు ప్రతి గణేష్ మండపానికి 24 గంటలు భద్రత కల్పిస్తాం, సిఫ్ట్ ల వారీగా సిబ్బంది విధులు నిర్వహిస్తారు అన్నారు. మంటలపాల దగ్గర కచ్చితంగా వాలంటీర్లు ఉండాలని తెలిపారు. ఉత్సవాలను ఒకరిపై ఒకరు పోటీ కోసం జరప వద్దని అందరూ కలిసిమెలిసి భక్తి భావంతో ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని సిఐ విజ్ఞప్తి చేశారు. కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్, ఎఇ విద్యుత్ అధికారులు, గణేష్ మండపాల నిర్వాహకులు హిందూ ముస్లిం మత పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.



# నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 (జనం సాక్షి):** మహబూబ్ నగర్ నియోజకవర్గం, హన్వాడ మండలంలోని కారం తాండాలో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకం కింద 20 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్ నగర్ ఎంపి డికె అరుణ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలు అందరికీ అందజేస్తున్నామని ఆయన చెప్పారు. ఎన్నికల వరకే రాజకీయాలు ఉండాలని, ఎన్నికల తర్వాత రాజకీయాలు ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనాలను నిర్మిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, మారేపల్లి సురేందర్ రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, తహసీల్దార్ కిష్ట్యానాయక్, ఎంపిడిఓ యశోద, పిఆర్ డిఇ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతలకు ఆటంకం కలిగిస్తే శాశ్వత సమాధి కడతాం : జల సాధన సమితి



**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** నారాయణ పేట జిల్లా రైతులకు సాగునీరు, తాగునీరు అందించే మక్తల్ - నారాయణ పేట - కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు ఆపాలని జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆదేశాలు జారీ వెనుక కొంత మంది నాయకుల కుట్రలు ఉన్నాయని జల సాధన సమితి జిల్లా కో కన్వీనర్ హెచ్.నర్సింహా, బీకేఎస్ జోనల్ ఇంచార్జ్ వెంకోభ, నారాయణ పేట జిల్లా జాగృతి అధ్యక్షుడు గావినోళ్ల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ అమాయక రైతులను ముందు పెట్టి పర్యావరణ అనుమతులు లేవు కావున పనులు ఆపాలని కొన్ని దుష్ట శక్తులు కుట్రలు చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎత్తిపోతల వలన పర్యావరణానికి ఎలాంటి నష్టం లేదు అని తెలిపారు. జిల్లాలోని అఖిల పక్ష నాయకులు, రైతులు వెంటనే ఈ ఎత్తిపోతల పథకం పూర్తి చేసి జిల్లా రైతులకు సాగునీరు ఇవ్వాలని అంటున్నారని తెలిపారు. జిల్లా రైతులకు క్షమాపణ చెప్పి ఈ ఎత్తిపోతల పథకం పూర్తి అవుటకు సహరిస్తేనే రాజకీయ భవిష్యత్ ఉంటుందని తెలిపారు. తెరవెనుక కుట్రలు చేసి పేట - కొడంగల్ ఎత్తిపోతల కు ఆటంకం కలిగిస్తే జిల్లా రైతులు శాశ్వతంగా రాజకీయ సమాధి చేస్తారని తెలిపారు. ప్రభుత్వం కూడా అన్ని రకాల అనుమతులు తీసుకొని యుద్ధ ప్రాతిపదికన ఈ ఎత్తిపోతల పనులు పూర్తి చేసి జిల్లా రైతులకు సాగునీరు, తాగునీరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగా రెడ్డి, గోపాల్ యాదవ్,సూర్యకాంత్, మైపాల్, బాలప్ప, లక్ష్మీకాంత్, మల్లికార్జున్, వెంకటప్ప,లక్ష్మీనారాయణ,అంజయ్య,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజించండి

**మక్తల్, ఆగస్టు 26 (జనంసాక్షి) :** మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మక్తల్ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులు మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని తెలిపారు. భక్తిశ్రద్ధలతో వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, మేనేజర్ గులామ్ ఖాదర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పర్యావరణ హిత వినాయక చవితిని జరుపుకుందాం

**- జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్, ఆగస్టు 26 (జనంసాక్షి) :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ విఘ్నాలను తొలగించే ఆది దేవుడైన శ్రీ గణనాథుడి పూజ ద్వారా ప్రతి ఇంటికి సుఖసంతోషాలు, శాంతి, ఐశ్వర్యం కలగాలని కోరుకుంటున్నానని, గణేశుడు జ్ఞానానికి, విజ్ఞానానికి, ఐశ్వర్యానికి ప్రతీక అన్నారు. గణనాథుడి కృపాకటాక్షాలతో నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నాను అని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

## మండల స్థాయి సమీక్ష సమావేశం



**మల్దకల్ ఆగస్టు 26 (జనంసాక్షి)**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మండలంలోని అన్ని పాఠశాలలకు మండల స్థాయి సమీక్ష సమావేశంను మండల విద్యాధికారి సురేష్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం అమలు, పరీక్ష ఫలితాల ఆన్లైన్ నమోదు విద్యార్థుల హాజరు శాతం తదితర అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సురేష్,గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నరేష్, రమేష్,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల వనరుల కేంద్రం సిబ్బంది వెంకటేశ్,విజయ్ సిఆర్పిలు పరమన్న,పద్మ పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు

**మాగనూర్ (జనం సాక్షి) :** జిల్లా స్థాయిలో జరిగిన వివిధ పోటీలలో మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు సత్త చాటారని పిడి రాకేష్ శర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22 న నారాయణపేటలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు కార్యదర్శి రమణ ఆధ్వర్యంలో నిర్వహించారని ఈ పోటీలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శాలిని ఎనిమిదవ తరగతి హైజంప్‌లో జిల్లా మొదటి స్థానం నవ్య శ్రీ ఆరవ తరగతి లాంగ్ జంప్ రెండవ స్థానం చరణ్ 9 వ తరగతి జావెలిన్ త్రోలో జిల్లా రెండవ స్థానంలో శివకుమార్ పదవ తరగతి మూడో స్థానంలో గెలుపొందడం జరిగిందని తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను ఎంఈఓ మురళీధర్ రెడ్డి , కాంగ్రెస్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి ,ఆలయ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్, గ్రామ పెద్దలు అభినందించారు.



# ప్రభుత్వ అండదండలతోనే యూరియా కృత్రిమ కొరత

**- బీఆర్ఎస్ నేతల ధ్వజం - దున్నపోతుకు వినతిపత్రం అందజేత**



**వనపర్తి,ఆగస్టు26(జనంసాక్షి):** యూరియా కొరతను నిరసిస్తూ ఆందళన చేయడానికి యత్నిస్తున్న బీఆర్ఎస్ శ్రేణులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి మంగళవారం పోలీస్ స్టేషన్ కు తరలించి కొంత సేపటి తర్వాత వదిలి పెట్టారు. అనంతరం ర్యాలీగా తరలిన బీఆర్ఎస్ నాయకులు కోటమైశమ్మ సమీపంలో ఎదురైన దున్నపోతుకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు గట్టుయాదవ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ పార్టీ అద్యక్షుడు పలుస రమేశ్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అండదండలతోనే మార్కెట్లో యూరియా కృత్రిమ కొరతను సృష్టిస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కాంగ్రెస్ బిజేపీల దొంగాటలో రైతాంగం నడ్డి విడుస్తున్నారని దుయ్యబట్టారు. సకాలంలో ఎరువులు ఇచ్చామని ఒకడు, ఇవ్వలేదని ఒకడు డ్రామా లాడుతూ బ్లాక్ మార్కెట్లో ఎరువులు అమ్ముకుం టున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం లేకుండా పోయిందని, అధికారులు, పోలీసులు అధికార పార్టీకి బానిసలుగా మారారని, న్యాయం అడుగుతే అరెస్టులు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పరంజ్యోతి, నాగన్న యాదవ్, ఉంగ్లం తిరుమల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, కంచరవి, స్టార్ రహీం, దేగ మహేశ్వర్ రెడ్డి, మాధవరెడ్డి, హేమంత్ ముదిరాజ్, అవిశెట్టి భాగ్యరాజ్, జోహేబ్ హుస్సేన్, ఇమ్రాన్, చిట్యాల రాము, ఆరిఫ్, గాడిదల మోహన్, బాల్ రాజ్, నందిమల్ల సుబ్బు,అలీమ్ అనుపటి రాము,సంతోష్, ముని కుమార్, జెర్రీ, సాదిక్, వాటర్ మహబూబ్, ఖాదర్, లక్ష్మణ్ గౌడ్, వెంకటేష్, తోట శ్రీను, శంకర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళలు ర్యాంప్ ప్రోగ్రాం ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు**




**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 26 (జనం సాక్షి)**
మహిళలు ర్యాంప్ ప్రోగ్రాం ద్వారా లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు అన్నారు. మంగళవారం ఐడీఓసీ సమావేశం హాల్ నందు వీ హబ్ ఆధ్వర్యంలో మహిళా పరిశ్రామికవేత్తలకు "ర్యాంప్ వుమెన్ అక్సెలేరేషన్ ప్రోగ్రాం"పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళలు వ్యాపార రంగంలో ముందుకు రావడానికి వి హబ్ ఒక బలమైన వేదికగా పనిచేస్తోందని అన్నారు. ర్యాంప్ కార్యక్రమం ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీలు, రుణాలు,శిక్షణా సదుపాయాలు, మెంటార్షిప్ అవకాశాలపై మహిళలకు అవగాహన కల్పించబడుతోందని తెలిపారు.ఈ బూట్‌క్యాంప్ ద్వారా ప్రోగ్రాం పై అవగాహన కల్పించి,మహిళా పరిశ్రామికవేత్తల నుంచి దరఖాస్తులు స్వీకరించబడ్డాయని తెలిపారు. టెక్స్టైల్స్,ఫుడ్ ప్రాసెసింగ్, మాన్యు ఫాక్చరింగ్, హస్తకళల వంటి రంగాల్లో వ్యాపారులకి బిజినెస్ నైపుణ్యాల శిక్షణ,ప్రొడక్ట్ డెవలప్మెంట్, డైవర్సిఫికేషన్,బ్రాండింగ్, మార్కెట్ యాక్సెస్, క్రెడిట్ లింకేజ్,ఎక్స్పర్ట్ మెంటరింగ్ మద్దతులు అందించబడతాయని తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొనసాగనున్న ఈ ప్రోగ్రాం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన మహిళా పరిశ్రామికవేత్తలకు తమ వ్యాపార అభివృద్ధిని వేగవంతం చేసి ఆదాయాన్ని పెంచుకునే అవకాశముందని తెలిపారు. అనంతరం మహిళా పారిశ్రామికవేత్తలు తమ అనుభవాలను పంచుకోవడంతో పాటు, భవిష్యత్తులో తాము చేపట్టదలచిన వ్యాపారాలపై అధికారుల నుంచి స్పష్టతలు పొందారు. ఈ కార్యక్రమంలో వీ హబ్ – సోషల్ ఇంపాక్ట్, ఎంట్రప్రెన్యూషిప్ డైరెక్టర్ జాహిద్ షేక్,వీ హబ్ అసోసియేట్ డైరెక్టర్ ఊహ,ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సాయి రామ్,జీ.ఎం. ఇండస్ట్రీస్ రామలింగేశ్వర్, అడిషనల్ డిఆర్డిఓ శ్రీనివాస్,డిపిఎం అరుణమ్మ, మెప్మ డిఎంసి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కాకతీయ పాఠశాలలో మట్టి వినాయకుల రూపకల్పన

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 26 (జనం సాక్షి)**
పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని అందరూ మట్టి వినాయకుడిని పూజించి పర్యావరణానికి హానికరమైన రంగులను నిషేధించే వినాయకులను తీసుకొని మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడాలని గణేష్ చతుర్థికి ముందు, చిన్న కళాకారులు సృజనాత్మకత, భక్తి, ప్రకృతి ప్రేమను మిళితం చేస్తూ మట్టితో పర్యావరణ అనుకూలమైన గణేశుడిని రూపొందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీకాంత్ జోషి, ప్రిన్సిపల్ సీమ జేమ్స్ విద్యార్థులు పాల్గొని ముందస్తు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.



## పేకాటస్థవరంపై పోలీసుల దాడి,ముగ్గురు అరెస్టు

**- ఎస్ఐ చంద్రకాంత్**



**మానవపాడు, ఆగస్టు 26 (జనం సాక్షి)**
అలంపూర్ నియోజకవర్గం.. మానవపాడు మండల పరిధిలో అమరవాయి గ్రామ శివారులోని సుబాబుల్ తోటలో పేకాటస్థవరంపై పోలీసులు మంగళవారం ఆకస్మిక దాడి చేశారు. ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై చంద్ర కాంత్ తెలిపారు. వారి నుంచి రూ 8,770 నగదు, 52 పేకాట పత్తలను స్వాధీనం చేసుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు పారిపోయారని ఎస్సై చంద్రకాంత్ తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## గుడ్ టచ్, బ్యాడ్ టచ్, చట్టాలపై అవగాహన

**గద్వాల నడిగడ్డ,ఆగస్టు 26 (జనం సాక్షి)**
జోగుళాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు భరోసా కేంద్రం ఆధ్వర్యంలో గద్వాల టౌన్ లోని ఎమ్.ఏ.ఎల్.డి. డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా విద్యార్థులకు భరోసా పని తీరు, సేవలు,పోక్సో యాక్ట్, వాటి శిక్షలు,గుడ్ టచ్, బ్యాడ్ టచ్,సెల్ ఫోన్ ఉపయోగాలు, అనర్థాలు, సైబర్ క్రైమ్ గురించి,బాలికలకు చదువు ప్రాముఖ్యత గురించి ,అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన ఫోన్ నంబర్స్ డయల్ 100, భరోసా నంబర్ 6303923257 పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భరోసా కో- ఆర్డినేటర్ శివాని, భరోసా సిబ్బంది స్రవంతి, శ్వేత,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కలందర్ భాషా సిబ్బంది పాల్గొన్నారు.



# సైనిక సంక్షేమంపై న్యాయ సేవలు విస్తృతం చేయాలి

**హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్**



**మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 26 (జనం సాక్షి):**
సైనికుల సంక్షేమంపై న్యాయ సేవలను విస్తృతం చేయాలని హైకోర్టు చీఫ్ జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ సూచించారు. మంగళవారం హైదరాబాదు నుండి తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ పి శ్యామ్ కోసి, మెంబర్ సెక్రటరీ పంచాక్షరిలతో కలిసి జిల్లా కేంద్రంలోని సైనిక వెల్ఫేర్ జిల్లా కార్యాలయంలో లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. జిల్లా ప్రిన్సిపాల్ జడ్జి బి.పాపిరెడ్డి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డి.ఇందిర, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అనంతరెడ్డి, జిల్లా సైనిక సంక్షేమ అధికారి సాయి రెడ్డిలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. మాజీ సైనికులు, వితంతువులు, సర్వీసులో ఉన్న త్రివిధ దళాల సిబ్బంది, అధికారులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎదురవుతున్న సమస్యలపై న్యాయపరమైన సలహాలు, సూచనలు అందించేందుకు రాష్ట్రంలోని 8 జిల్లా కేంద్రాల్లో సైనిక సంక్షేమ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన లీగల్ ఎయిడ్ క్లినిక్ లను సద్వినియోగం చేసుకునేలా విస్తృత ప్రచారం కల్పించాలని చీఫ్ జస్టిస్ ఆపరేష్ కుమార్ సింగ్ సూచించారు. త్రివిధ దళాల సంక్షేమంపై లీగల్ ఎయిడ్ ద్వారా న్యాయ సహాయం అందించడం జరుగుతుందని తెలిపారు. సైనికుల కుటుంబాల పిల్లలకు స్కూల్ ఫీజు రాయితీ, ఇంటి పన్ను మినహాయింపు, ప్రభుత్వం ఇచ్చిన భూములు, ప్లాట్ల వద్ద ఎదురవుతున్న సమస్యలపై లీగల్ ఎయిడ్ క్లినిక్ ద్వారా న్యాయ సహాయం పొందవచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు, సర్వీస్‌లో ఉన్న త్రివిధ దళాల సిబ్బంది, అధికారులు, వితంతువులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీల్లో డీజిల్ చోరీ



**చారకొండ, ఆగస్టు 26 (జనంసాక్షి) :** చారకొండ మండల పరిధిలోని ప్రధాన రహదారి ప్రక్కన ఆగి ఉన్న లారీలో నుంచి గుర్తుతెలియని వ్యక్తులు డీజిల్ చోరీ చేశారు. ఈ సంఘటన మండల కేంద్రంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం.. మండల పరిధిలోని ప్రధాన రహదారి పక్కన మూడు లారీల డ్రైవర్లు గోపి, సాగర్, రమేష్ లు సూర్యాపేట నుంచి వడ్లు లోడుతో రాయచూర్ వెళ్తుండగా చారకొండ మండల కేంద్రంలో రాత్రిపూట వాహనాన్ని రహదారి పక్కన పెట్టుకొని నిద్రించినట్లు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున లేచి లారీ టైర్లను పరిశీలించే క్రమంలో డిజిల్ ట్యాంక్ తాళం తెరిచి ఉండడాన్ని గుర్తించారు. ట్యాంక్ లోపల పరిశీలించగా మొత్తం డీజిల్ దొంగలించినట్లు నిర్ధా కరించుకున్నారు. సుమారుగా మూడు లారీల లో కలిపి డీజిల్ 1050 లీటర్లు చోరీకి గురైనట్లు వారు తెలిపారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే చోదకులు లారీల్ని రాత్రిపూట ఈ దారి పొడవునా నిలిపి నిద్రి స్తుంటారు. ఇలాంటి వాహనాలను లక్ష్యంగా చేసుకొని కొందరు ముఠాగా సంచరిస్తూ డీజిల్ స్వాహా చేస్తున్నారు. చెడు వ్యసనాలకు బానిసలై విలాస జీవితాలకు అలవాటు పడి.. సులభంగా సంపాదనకు అలవాటు పడి.. కొందరు ఇలా డీజిల్ చోరీలకు పాల్పడుతున్నారు.

# శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

**- గణేష్ మండపాలకు ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి**
**- ఉర్కొండ ఎస్సై కృష్ణదేవ**




**ఊర్కొండ, ఆగస్టు 26 (జనం సాక్షి)**
వినాయక చవితి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల వినాయక భక్తబృందం సభ్యులు మండపాలను ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్సై కృష్ణదేవ అన్నారు. మంగళవారం వినాయక చవితి మండలంలోని పలు గ్రామాల్లో శాంతి భద్రతల సందర్భంగా పర్యటించిన స్థానిక ఎస్సై కృష్ణదేవ వినాయక మండపాలను పరిశీలిస్తూ భక్త బృందం వారికి జాగ్రత్తల గురించి పలు సూచనలు చేశారు. మండల ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# 42 కి. మీ పరుగు పందెంలో మెరిసిన నల్లమల్ల వాసి

**- నాగర్ కర్నూల్ హెడ్ కానిస్టేబుల్**
**- వి. సత్యనారాయణ అభినందించిన ఐజిపి తన్వీర్ ఇక్బాల్**



**అచ్చంపేట ఆగస్టు 26 జనం సాక్షి :**
హైదరాబాదులో నిర్వహించిన ఫుల్ మారతన్ పరుగు పందెంలో మెరిసిన నల్లమల్ల వాసి 42 కి. మీ. పరుగు పందెంలో నాగర్ కర్నూ ల్ జిల్లా నల్లమల ప్రాంతం పదర మండలం వంకేశ్వరం గ్రామానికి చెందిన వి. సత్యనారాయణ ప్రతిభను చాటారు. నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ 43786 విధి నిర్వహణలో సేవలందిస్తూనే శారీరక వ్యాయామం ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తూ ఇటీవల జరిగిన ఫుల్ మారతన్ పరుగు పందెంలో 42 కి. మీ పరుగు పందెంలో మొదటి స్థానాన్ని పొంది ఇప్పటికి నాలుగవసారి తన ప్రతిభను కనపరచడం హర్షించదగ్గ విషయమని ఐజిపి తన్వీర్ ఇక్బాల్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ విధంగా తన పరుగు పద్యంలో నిత్యం తన స్థానాన్ని పరిచయం చేసుకోవడం వలన పోలీసు విభాగంకు పేరు ప్రతిష్టలు పెంచుతూ పోలీసులకు, సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తున్నాడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవడం ప్రస్తుత సమాజంలో అందరికీ అవసరమని, ప్రోటీన్స్ లేని ఆహారం తీసుకుంటున్న సందర్భంలో అనేక వ్యాధులు ప్రగులుతున్నాయని వ్యాయా మం ద్వారా వాటన్నిటికీ స్వస్తి పలుకువచ్చున్నారు. సత్యనారాయణ ప్రతిభను తెలుసుకున్న మండల ప్రజలు గ్రామస్తులు స్నేహితులు క్రీడాకారులు విద్యాభిమానులు అభినందిస్తూ ఎందరికో ఆదర్శవంతంగా నిలుస్తూన్నాడని ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# గణేష్ పండుగను భక్తి భావంతో నిర్వహించుకోవాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**
**- గణేష్ మండపాల నిర్వాహకులు ప్రైవేట్ ఎలక్ట్రీషియన్లకు జిల్లా పోలీసుల సూచనలు**



**వనపర్తి క్రైమ్ ఆగస్టు 26 (జనంసాక్షి)**
గణేష్ పండుగను భక్తి భావంతో ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా విద్యుత్ ప్రమాదాలు జరిగి చాలా మంది యువకులు మరణించారని, దానిని దృష్టిలో ఉంచుకొని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముం దస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా జిల్లాలో గణేష్ విగ్రహాల రవాణా ,సంస్థాపన అంతటా జరుగుతున్నందున, మండపాల నిర్వాహకులు, ప్రైవేటు ఎలక్ట్రిషన్లు,ప్రాథమిక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

# కూలిపోయిన ఇండ్లకు నష్ట పరిహారం ఎప్పుడు

**బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే మంజూరు చేయాలి**

**సిపిఎం మండల కార్యదర్శి పొదిల రామయ్య**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు 26(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా లో వివిధ గ్రామాలలో మండలాల్లో గత వారం రోజుల కురిసిన భారీ వర్షాలకు అనేక ఇండ్లు కూలిపోయాయని కూలిపోయిన ఇండ్లకు పరిహారం ఎప్పుడు చెల్లిస్తారని సిపిఎం మండల కార్యదర్శి పొదీల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నాగర్ కర్నూల్ మండలం మంతటి గ్రామంలో కూలిపోయిన ఇండ్లను పరిశీలిస్తూ గ్రామంలో ఉన్న సమస్యలు రోడ్లు వీధిలైట్లు డ్రైనేజీలు సరిగా లేకపోవడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గ్రామంలో నిర్వహించిన సర్వే సందర్భంగా ప్రజలు సమస్యలు వివరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ నూతన ప్రజా ప్రభుత్వం రెండు సంవత్సరాలు కావస్తున్నా స్థానిక సంస్థలకు ఎన్నికలు జరగక పోవడం వల్ల అటు కేంద్రం నుంచి ఇటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు రాకపోగా గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు పడకే సాయని ఆయన అన్నారు. వర్షాలు తగ్గి వారం రోజులు కావస్తున్న కూలిపోయిన బాధిత కుటుంబాలకు ఇప్పటివరకు ఒక్క రూపాయి చెల్లించలేదని ఆయన అన్నారు. అదేవిధంగా గ్రామంలో అంతర్గత సమస్యలు రోడ్లు డ్రైనేజీ లు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అందులో భాగంగా ప్రమాదకర మైన మ్యాన్యు వల్స్ ప్రజలకు దర్శనమిస్తున్నాయని ఆయన అన్నారు.. ఇప్పటికైనా అధికారులు దృష్టి పెట్టి బాధిత కుటుంబాలకు వెంటనే నష్టపరిహారం చెల్లించి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని అదేవిధంగా డ్రైనేజీ రోడ్లు వీధిలైట్లు తదితర సమస్యలు పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ నాయకులు శ్రీనివాసులు వెంకటయ్య కృష్ణయ్య బాలస్వామి మల్లయ్య చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకులను ప్రోత్సహించి పర్యావరణాన్ని కాపాడండి



**మల్దకల్‌ఆగస్టు 26(జనంసాక్షి) :** మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఎకో ఫ్రెండ్లీ గణపతి పేరుతో మట్టి వినాయకులను తయారు చేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య రహిత నీటి పరిరక్షణ విషయాలను దృష్టి యందు ఉంచుకొని విద్యార్థులచే విద్యార్థులచే మట్టి వినాయకులను తయారు చేయించి పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులు మట్టి వినాయకులను ప్రోత్సహించాలని పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వృద్ధుని వేధిస్తున్న దేవాలయ చైర్మెన్, ఈవో

**- తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన రైతు పెద్దూరి కృష్ణయ్య గౌడ్**



**ఊర్కొండ ఆగస్టు 26,(జనం సాక్షి)**
వృద్ధుని వేధిస్తున్న ఊర్కొండ పేట పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ చైర్మెన్, ఈవో వేధిస్తున్నారని మంగళవారం తహసిల్దార్ యూసుఫ్ అలీ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని పెద్దూరి కృష్ణయ్య గౌడ్ తెలిపారు. పరిశీలించి మాకు న్యాయం చేయాలని ఊరుకొండ మండల తహశీల్దార్ కి వినతిపత్రం సమర్పించి మాకు న్యాయం చేయాలని కోరడం జరిగిందని అన్నారు.



## సిపిఎస్ వద్దు ఓపిఎస్ ముద్దు : పిఆర్‌టియు

**అమరచింత, ఆగస్టు 26 (జనం సాక్షి)**

అమరచింత మండల కేంద్రంలో మంగళవారం సిపిఎస్ వద్దు అంటూ ఎంపీడీవో కార్యాలయంలో ఎం పి ఓ నరసింహయ్య చేతుల మీదుగా గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండల అధ్యక్షులు రాజు మాట్లాడుతూ తెలంగాణ, ప్రభుత్వం సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్‌ను అమలు చేయాలని మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఉద్యోగులు సెప్టెంబర్ 1 వ,తేదీన ఇందిరాపార్క్ వద్ద మహా నిర్వహించనున్నట్లు పిఆర్‌టియు మండల అధ్యక్షులు ఒక ప్రకటనలో తెలిపారు. వారితోపాటు హనుమంతు, శ్రీనివాసులు, వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్,యాదయ్య, చంద్రకళ,కార్యాలయ సిబ్బంది తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న రైతులు




**చారకొండ, ఆగస్టు 26 (జనంసాక్షి)**

రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతు నేస్తం కార్యక్రమం మంగళవారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ విభాగం ఉద్యోగులు, రైతులు రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విక్షించారు ప్రతి మంగళవారం రైతులకు కావలసిన శాస్త్ర సాంకేతిక విషయాలు, వ్యవసాయంలో మెలకువల వంటి రైతు నేస్తం ద్వారా ప్రసారమవుతాయని ఏఈఓ వంశీ అన్నారు. ఈ సందర్భంగా ఏఈఓ వంశీ మాట్లాడుతూ రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం పతిష్టాత్మకంగా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించబడిందన్నారు. రైతుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. సంక్షేమ పరిజ్ఞానం అందించడం, వ్యవసాయ రంగాన్ని బలోపితం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగించుకోవాలని వారు కోరారు.

# మండల స్థాయిలో ఘనంగా టిఎల్ఎం మేళ ఉత్సవాలు

**- పాల్గొన్న జిల్లా సెక్టోరియల్ అధికారి ఎస్తేర్ రాణి**

**మానవపాడు, ఆగస్టు 26 (జనం సాక్షి)**

ఎర్రవల్లి మండలం పరిధిలో మండల స్థాయిలో జడ్.పి.హెచ్.ఎస్ కొండేరు పాఠశాల నందు మండల స్థాయి ఎఫ్.ఎల్.ఎన్ -టి.ఎల్.ఎం మేళా మండల విద్యాధికారి జె అమీర్ పాషా ఆధ్వర్య ంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి సెక్టోరియల్ అధికారి అయిన ఎస్తేర్ రాణి ఎర్రవల్లి తాసిల్దార్ నరేష్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. టిఎల్ఎం మేళ నిర్వహించడం వలన విద్యార్థులను ప్రేరేపించడం.. అలాగే ఉపాధ్యాయులను సంసిద్ధులుగా చేయటంలో సహకరిస్తుందని తెలియజేశారు. ఇందులో భాగంగా ధర్మవరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వరద సుందర్ రెడ్డి జిల్లా ఉన్నత పాఠశాలల నుండి ప్రధానో పాధ్యాయులు శివశంకర వరప్రసాద్, హనుమంతు, నారాయణ చారి, మొదలగువారు. న్యాయనిర్ణేతలుగా ఉన్నారు. తెలుగు విభాగంలో లక్ష్మీ నరసింహ పిఎస్ వేముల, సుధారాణి పిఎస్ కోదండాపూర్, అన్వర్ యుపిఎస్ తిమ్మాపుర్, ఇంగ్లీష్ విభాగంలో జయమ్మ ప్రాథమిక స్కూలు జింకలపల్లి,తిమ్మప్ప యుపిఎస్ తిమ్మాపూర్, మాథ్స్ విభాగంలో పులోరమ పిఎస్ కొండేరు, నాగ కార్తీక్ యుపిఎస్ ఆర్ గార్లపాడు, నర్మద బీచుపల్లి స్కూల్, ఈవీఎస్ విభాగంలో రుక్సానా పర్వీన్ పిఎస్ ధర్మవరం, నారాయణ యుపిఎస్ నసనుర్,విజేతలుగా గెలుపొందడం జరిగినదని, గెలుపొందిన విజేతలను జిల్లా స్థాయిలో జరిగే టీఎల్ఎం మేళ నందు పాల్గొనడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యా యులు, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.



## వినాయక చవితి సందర్భంగా జిల్లా పోలీసుల భద్రతా చర్యలు - ప్రత్యేక తనిఖీలు

**మహబూబ్ నగర్ బ్యూరో ఆగష్టు 26 (జనం సాక్షి):**

జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ ఆదేశాల మేరకు వినాయక చవితి పండుగను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టబడ్డాయి. ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టబడింది. మంగళవారం నాడు జిల్లా కేంద్రంలోని ప్రధాన ప్రదేశాలైన బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, క్లాక్ టవర్ కూడలి, మెట్టుగడ్డ కూడలి ఇతర రద్దీ ప్రాంతాలలో బాంబ్ డిస్పోసల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలతో సమగ్ర తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఈ తనిఖీలలో పబ్లిక్ ప్లేసులు, వాహనాలు, లగేజ్‌లు, అనుమానాస్పద వస్తువులను పరిశీలించడం జరిగింది. ఎస్పీ డి. జానకి మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ఆనందంగా జరుపుకోవడానికి ప్రతి విభాగం సమన్వయంతో పనిచేస్తోందన్నారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు లేదా 100 నంబర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు.






## ప్రజా పాలనలో ఆగని రైతుల ఆత్మహత్యలు

### మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, ఆగస్టు 26 (జనంసాక్షి)**

ప్రజా పాలనలో రైతుల ఆత్మహత్యలు ఆగడం లేదని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి అన్నారు. జడ్చర్ల మండలం వీర్లపల్లి తండా కు చెందిన రైతు రవి నాయక్ సోమవారం మృతి చెందడం పట్ల స్పందించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక ప్రకటనలో తెలుపుతూ రైతు ఆత్మహత్యలు చూస్తుంటే స్వరాష్ట్రం రాకముందు ఉన్న దుస్థితి గుర్తుకొస్తుందని, అప్పుల బాధతో పురుగుల మందు తాగితే కాపాడాల్సిన ప్రభుత్వ ఆస్పత్రులు రైతు ప్రాణాలు తీశాయని, రైతు రవి నాయక్ మృతికి ప్రభుత్వం రెండు రకాలుగా కారణమని ఒకటి వ్యవసాయ వ్యతిరేక విధానాలు, రెండోది ప్రభుత్వ ఆసుపత్రుల నిర్వహణ గాలికి వదిలేయడం జరిగిందని, ప్రభుత్వాసుపత్రుల వసతుల లేమికి ఈ ఘటన నిదర్శమని విమర్శించారు. ఆస్పత్రిలో పడకలు ఖాళీ లేక ప్రాణాలు కోల్పోవడం దారుణమన్నారు. రైతు రవి నాయక్ ప్రాణాలు కాపాడే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం వైఫల్యం వల్ల రైతు మృతి చెందాడని వెంటనే స్పందించి రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని, రైతు రవి నాయక్ మృతి పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రవి నాయక్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఉపయోగం వల్ల మానవ మనుగడకు ముప్పు

**- డీజే సౌండ్ సిస్టం వల్ల ప్రమాదం పొంచి ఉన్నది**

**- టియుడబ్ల్యూజె-ఐజెయూ ఆద్ఉ**

**ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీలో డిఎస్పి బుర్రి శ్రీనివాసులు**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఆగస్టు,26(జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) పట్టణ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొడ్డుపల్లి మల్లేష్,మోళ్ళ శ్రీశైలం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాసులు, ఆర్టీసీ డిఎం యాదయ్య, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక డిఎస్పి బుర్రి శ్రీనివాసులు మాట్లాడుతూ జర్నలిస్టులు వార్తలు అందించేవారే కాకుండా, సమాజాన్ని మార్గనిర్దేశనం చేసే బాధ్యతా మూర్తులు కూడా అని ఈ కార్యక్రమం ద్వారా వారు చూపిన చొరవ అభినందనీయమన్నారు. అంతకుముందు ఆర్టీసీ డిఎం యాదయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందుతుందని ఈ కార్యక్రమాలను నిర్వహించిన టియూడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు సంఘం మిత్రులను ఆయన అభినందించారు. అంతకుముందు మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి మాట్లాడుతూ పర్యావరణం పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో కూడా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. జర్నలిస్టు సంఘాల మిత్రుల సైతం ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు మల్లేష్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి రంగురంగుల విగ్రహాలు పూజించడం వల్ల పర్యావరణంలో మార్పులు జరిగి వాతావరణ సమతుల్యత దెబ్బతినడం మానవ మనుగడకు ముప్పు వాటిల్లుతుందని అందులో భాగంగానే తమ వంతుగా ఈ కార్యక్రమాన్ని ఎంచుకున్నట్లు తెలిపారు. అందుకు సహకరించిన రాష్ట్ర కమిటీ,జిల్లా కమిటీలు,తాలూకా మండల కమిటీ సభ్యులందరికీ సహకరించిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు శాలివాహన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు సీనియర్ జర్నలిస్టు గుండూరు శ్యామ్ మాట్లాడుతూ మట్టి విలువను తెలిసిన ప్రతి ఒక్కరూ ఆ మట్టి కలుషితం కాకుండా కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మట్టి కలుషితం కావడం వల్ల అనేక రోగాలు ప్రజలపై దండెత్తుతున్నాయని గుర్తు చేశారు. చెరువులు కుంటలు రంగురంగుల వినాయక విగ్రహాల వల్ల కల్పితమై రైతాంగానికి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. అంతకుముందు సామాజిక ఉద్యమకారుడు వావిలాల రాజశేఖర్ శర్మ మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరం పని చేయాల్సిన బాధ్యత ఉందని మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకోవాలని కోరారు. వార్త కథనాలను రాయడంతో పాటు సమాజ హితం కోసం ఆలోచించిన జర్నలిస్టు సంఘాల మిత్రులను ఆయన అభినందించారు. అనంతరం సీనియర్ జర్నలిస్టు ఐజేయు జిల్లా అధ్యక్షులు పలుస విజయ్ కుమార్ మాట్లాడుతూ వార్త కథనాల ద్వారా అవినీతి అక్రమాలను బయటకు తీయడంతో పాటు సమాజ మార్పు కోసం పర్యావరణ పరిరక్షణ కోసం ఆలోచించిన టియుడబ్ల్యూజేఐజేయు పట్టణ కమిటీ చేపట్టిన మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సీఐ జోగమ్మ,టీయూడబ్ల్యూజే (ఐజేయు )ఎలక్ట్రానిక్ విభాగం జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, టీయూడబ్ల్యూజే (ఐజేయు) తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి, కార్యనిర్వహణ కార్యదర్శి ధర్వేశ్,సీనియర్ పాత్రికేయులు కందికొండ మోహన్, హకీం కిషోర్, ప్రసాద్ సాగర్, భరత్, ఫోటోగ్రాఫర్ భూషపాగా శ్రీను,గంధం ప్రసాద్,నేతాజీ గౌడ్, అంతటి బాలు,మహ్మద్, బుశెట్టి హర్ష తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అవసరం మేరకే యూరియా ఇవ్వాలి

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**వనపర్తి బ్యూరో ఆగస్టు 26 (జనం సాక్షి)**

జిల్లాలో యూరియా కోసం వచ్చే రైతులకు అవసరం మేరకే ఇవ్వాలని అదనంగా ఇవ్వడానికి వీల్లేదని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం నాగవరం శివారులో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా నిల్వ ఎంత ఉంది? రైతులకు ఎంత మేర సరఫరా చేస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కోసం వచ్చే రైతులకు అవసరం మేరకే ఇవ్వాలని అదనంగా ఇవ్వడానికి వీల్లేదని సూచించారు. ఎకరానికి కేవలం ఒక బస్తా మాత్రమే ఇవ్వాలని, అది కూడా పట్టాదార్ పాస్ పుస్తకం తనిఖీ చేసిన తర్వాతే ఇవ్వాలని అదనంగా ఇస్తే చర్యలు తప్పవని సూచించారు. రైతులు ఎక్కువమంది వచ్చి లైన్లో ఉంటే వారికి మొదటిసారి ఎంత ఇచ్చారు అనే వివరాలను చెక్ చేయాలని సూచించారు. ఏఈవోలు దగ్గర ఉండి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పిఏసిఎస్ లో యూరియా నిల్వకు సంబంధించిన రిజిస్టర్ లను తనిఖీ చేశారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి సిబ్బంది కే రవీందర్ ,కృష్ణ , గోవిందు, రమాదేవి ,మండల వ్యవసాయ అధికారి కుర్మయ్య, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.





# ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు

**వెల్దండ ఆగస్టు 26 (జనంసాక్షి) :** వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి సారించి అధిక నిధులను మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాయితి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు కార్యకర్తలు,నాయకులు సమిష్టిగా పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తన సహకారం ఎల్లప్పుడూ మీ అందరికీ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మాజీ రాష్ట్ర కార్యదర్శి తక్కళ్ళ పల్లి శేఖర్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,పాండు నాయక్,జయంత్ రెడ్డి,బాల్యానాయక్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు అనిల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ ప్రవేశాలకు ఈనెల 30 వరకు గడువు

**చేర్యాల ఆగస్టు 26 (జనంసాక్షి) :**

డా. బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీలో ప్రవేశాలకు ఈనెల 30 వరకు గడువు ఉందని చేర్యాల అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్ ఎన్. రజిని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు 30లోగా ఆన్లైన్లో లేదా అధ్యయన కేంద్రంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రతి గ్రామంలో కిషోర్ బాలిక సంఘాల ఏర్పాటు చేయాలి



**తూప్రాన్ ఆగస్టు 26 (జనం సాక్షి):**

ప్రతి గ్రామంలో కిషోర్ బాలిక సంఘాలు ఏర్పాటు చేయాలని మండల సమైక్య ఏకగ్రీవ తూప్రాన్ మండల మహిళా సమైక్య ఏకగ్రీవ తీర్మానం చేసిందని డిఆర్‌డి పీఎం సరస్వతి తెలిపారు .తూప్రాన్ మండల 21వ వార్షిక మహాసభ తూప్రాన్ మండల సమైక్య సమావేశానికి హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల సమైక్య కార్యవర్గం, మండల సమైక్య ఏటీఎం సీసీలు అకౌంటెంట్ హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమైక్య సంఘాల సభ్యులు మహిళలు పాల్గొన్నారు.

# ఉద్యోగ నిర్వహణలో సేవలే గుర్తింపునిస్తాయి

**- జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు**

**సదాశివపేట ఆగస్టు 26 (జనం సాక్షి) :** ఉద్యోగ నిర్వహణలో మనము చేసిన సేవలే గుర్తింపునిస్తాయని, ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ తప్పనిసరి అని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం నాడు సదాశివపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు కిష్టాపురం ఉమా రాణి పదవి విరమణ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఉమారాణి ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో నిబద్ధతతో సేవ చేశారని ప్రశంసించారు. ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని, విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయువు ఆరోగ్యాలు, సుఖశాంతులతో జీవనం కొనసాగించాలని కోరుకుం టున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎన్ శంకర్, జిహెచ్ఎం ప్రెసిడెంట్ సంజీవరావు, జిహెచ్ఎం జనరల్ సెక్రెటరీ రవీందర్ రెడ్డి, జిహెచ్ఎం కృష్ణయ్య, జిహెచ్ఎం శామేశ్వర్ యాదవ్, వినయ్ కుమార్, వేదావత్, శ్రీనివాస్ రెడ్డి, శారద, రమేష్, సంతోష్ కుమారి, వైద్ పాషా, కుబ్య, జిటిఏ జిల్లా అధ్యక్షులు అనంత్ రామ్, ఎస్ టి యు అధ్యక్షులు సయ్యద్ సాగర్ అలీ, టీటీయూ ప్రెసిడెంట్ ప్రసాద్, మరియు పాఠశాల అధ్యాపకులు, బంధుమిత్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# గ్రామ సమస్యలపై ఎమ్మార్వో కు బిజెపి వినతి



**చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 26 :** బిజెపి చేర్యాల మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామాలలో నెలకొన్న పలు సమస్యలపై చేర్యాల తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడు తూ చేర్యాల మండలంలో ఉన్న ప్రతి గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేయాలని, గ్రామాలలో ప్రజలకునీన అవసరాలు అయిన వీధిలైట్లు, మురికి కాలువలు, సీసీ రోడ్ల సమస్యలపై అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదనీ, వెంటనే అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని లేని ఎడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను ఏకం చేసి ప్రజా ఉద్యమాన్ని చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు బూర్గు సురేష్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు, ముచ్చంతుల సిద్ధారెడ్డి, చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, నాయకులు మన్నె సత్య వర్ధన్, కుర్రారం బాల నరసయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, మండల కార్యదర్శి గంధాల సత్యనారాయణ, మండల కార్యదర్శి పోలోజు రవి చారి, చల్ల బాల్ రెడ్డి, గుంటి రాములు, కొట్టె చంద్రమౌళి ఫంగసిద్ధులు, తడకపల్లి పరమేష్, భాను ప్రకాష్ రెడ్డి, ఆవుశ్రీల వినయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో ఆకట్టుకున్న స్వాగతోత్సవ వేడుక

**- అలరించిన విద్యార్థినీల సంస్కృతిక కళా ప్రదర్శనలు**




**న్యాల్ కల్, ఆగస్టు 26, (జనం సాక్షి) :** మండలంలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వాగతోత్సవ వేడుక ఎంతగానో ఆకట్టుకుంది. కళాశాల విద్యార్థినీల కళా ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. మంగళవారం కళాశాలకు చెందిన ఇంటర్ రెండవ సంవత్సరం విద్యార్థినీలు.. మొదటి సంవత్సరం విద్యార్థినీలకు స్వాగతోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన ఉదయం నుండి మధ్యాహ్నం వరకు స్వాగతోత్సవ కార్యక్రమం ఉత్సాహంగా, ఉల్లాసంగా కొనసాగింది. కళాశాలకు చెందిన విద్యార్థినీలు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట, పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. విద్యార్థినీలు ప్రతి పాఠ్యాంశాన్ని కష్టంగా కాకుండా ఇష్టంగా విద్యనభ్యసిస్తేనే రానున్న రోజుల్లో భవిష్యత్తు మెరుగు పడనుందని సంగారెడ్డి జిల్లా ఇంటర్ విద్యాధికారి ఆర్.గోవిందరావు మార్గదర్శనం చేశారు. జహీరాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశం,న్యాల్ కల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఫరీదా ఆస్మాలు హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సదాలక్ష్మి, రాజాసింగ్, జగదీశ్వర్, అర్జున్, శ్రీనివాస్, స్వర్ణలత, యాదగిరి, సోనీ, రాజు, సిద్దయ్య, బాలరాజు, భువనేశ్వరి, లక్ష్మి, అశ్విత, పూజ, ప్రేమ్, సువార్త, పల్లవి, జుబేర్, వెంకటేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో గొర్రెల మృతి



**చేర్యాల ఆగస్టు 26 (జనంసాక్షి) :** చేర్యాల మండలం ముస్త్యల గ్రామంలో ట్రాన్స్ఫార్మర్ విద్యుత్ షాక్ తగిలి గొర్రెలు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసు కుంది. బాధిత గొర్రెల కాపరి సిమ్మ పోచయ్య ఇచ్చిన సమాచారం మేరకు గ్రామాలలో ఎలక్ట్రిసిటీ అధికారులు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇంతకు మునుపు పాడి గేదెలు, ఆవులు, గొర్లు, మేకలు విద్యుత్ షాక్ తో చనిపోయాయని, గ్రామంలో చాలా చోట్లలో కరెంటు తీగలు మనుషులకు, పశువులకు తాకే విధంగా వేలాడుతున్న పట్టించుకుని వారే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

# అనుమతులు లేని ఇసుక టిప్పర్ పట్టివేత

**- ఉండవెల్లి ఎస్ఐఆర్ శేఖర్**

**మానవపాడు, ఆగస్టు 26 (జనం సాక్షి)**

ఉండవెల్లి మండలంలో తుంగభద్ర నది నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా హైదరాబాదుకు ఇసుక తరలిస్తున్న ఒక టిప్పర్‌ను బ్లూ కోర్టు విధులు నిర్వహిస్తున్న మంజునాథ నాయుడు, ఎండీ ఖాదర్ భాషలు తెల్లవారుజామున 4 గంటల సమయంలో పుల్లూరు టోల్ ప్లాజా దగ్గర ఒక లారీ ఇసుకలోడుతో రాగా ఆపి తనిఖీ చేసి ఇసుకను తరలించుటకు ఏమైనా అనుమతి పత్రాలు ఉన్నాయి అని అడగగా, లారీ డ్రైవర్ తన పేరు కే రాజశేఖర్ ఓర్వకల్ మండలం అని తెలుపుతూ.. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తాడిపత్రిలో నింపుకొని హైదరాబాద్ కి తరలిస్తున్నానని చెప్పడం జరిగిందన్నారు. అక్రమంగా దొంగతనంగా తీసుకుని తరలిస్తున్న రాజశేఖర్ పై చర్యలు తీసుకోవాలని కోరడంతో.. లారీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్ శేఖర్ మంగళవారం తెలిపారు. సాయంత్రం పుల్లూరు టోల్ ప్లాజా వద్ద వాహనాల తనిఖీ సందర్భంగా ఈ టిప్పర్ ను ఆపి పరిశీలించగా, ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో కేసు నమోదు చేశారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ అన్నారు.





## నానో యూరియాతో పర్యావరణానికి ప్రయోజనం

- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్

**సంగారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 26 (జనం సాక్షి) :** వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్న నానో యూరియా రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ అన్నారు. జిల్లా వ్యవసాయ శాఖ, ఇఫ్కో ఆధ్వర్యంలో మంగళవారం చౌటుకూరు మండల కేంద్రం లోని రైతులతో నానో యూరియా వినియోగంపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సాధారణ యూరియా, నానో స్థాయిలో (20-50 నానోమీటర్ల పరిమాణం) మార్చి, స్ప్రే రూపంలో వాడేలా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు బస్తాల యూరియా కోసం రెండు రోజులుగా ఎదురుచూపులు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు రైతుల ఆందోళ ఆందోళన

సొసైటీలో పనిచేస్తున్న జె.రాములు, రాజశేఖర్ రెడ్డి వైఖరి మార్చుకోవాలి

ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు కత్తుల భాస్కర్ రెడ్డి



**చేర్యాల (జనంసాక్షి) ఆగస్టు 26 :**
చేర్యాల మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ముందు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులందరికీ యూరియా బస్తాలు అందించి రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని . ఈసందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. రెండు బస్తాల యూరియా కోసం రెండు రోజులు ఎదురు చూడవలసిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. సొసైటీ అధికారులు కావాలనే కాలయాపన చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. సొసైటీలో పనిచేస్తున్న జె. రాములు, రాజశేఖర్ రెడ్డి మరో వ్యక్తి కలిసి యూరియా అందుబాటులో ఉండి కూడా కావాలని కాలయాపన చేస్తూ వారికి నచ్చిన వారికి ఇస్తూ మిగతా వారిని ఇబ్బందులు పెడుతున్నారని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మండల కార్యదర్శి పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, బండారి ఐలయ్య, బూడిద పెద్ద నరసింహులు, బుద్ది మల్లయ్య, దేవన బోయిన సతీష్, బుద్ది చంద్రయ్య, తాళ్లపల్లి నారాయణ, వ్యాసరేని రాములు, ఏగుర్ల ఎల్లయ్య, వ్యాసరేని సత్తయ్య, తరిగోపుల సుధాకర్, లింగంపల్లి దేవదానం, లింగంపల్లి బాబు, లింగంపల్లి ఎల్లయ్య, పోచయ్య, మల్లయ్య, లక్ష్మీ, ఏగుర్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిస్తాం

- తూప్రాన్ గీత స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు

**తూప్రాన్ ఆగస్టు 26 (జనం సాక్షి):** మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిస్తాం అంటూ తూప్రాన్ గీతా స్కూల్ కరస్పాండెంట్ రామాంజనేయులు తెలిపారు. మట్టి వినాయకులను పూజిద్దామని నినాదంతో నినాదంతో తూప్రాన్ గీతా స్కూల్‌లో వినాయక చవితి సందర్భంగా విద్యార్థులు పలు రకాల కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. వందలాది విద్యార్థులు మట్టి వినాయకులను తయారు చేసి పాఠశాల ప్రాంగణంలో ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ పి.రామాంజనేయులు విద్యార్థులే స్వయంగా మట్టి వినాయకులను తయారు చేయడం ఎంతో స్ఫూర్తిదాయకం అని ప్రశంసించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పి. ఉష, డైరెక్టర్లు బి.రాఘవేందర్ గౌడ్, కె. నారాయణ గుప్త, భరత్, డాక్టర్ మౌనిక, ప్రిన్సిపాల్ ప్రేమ్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వర్ ఉపాధ్యాయులు విద్యార్థులకు పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## మత్తు పదార్థాలు చెడు అలవాట్లకు విద్యార్థులు దూరంగా ఉండాలి

- మెదక్ ఎస్పిడి వి శ్రీనివాసరావు

**నర్సాపూర్, ఆగస్టు 26 (జనం సాక్షి)**
ప్రతి ఒక్కరూ మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని అదేవిధంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మెదక్ ఎస్పిడివి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం నర్సాపూర్ పట్టణ సమీపంలోని బి.వి.ఆర్.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లా డారు. సైబర్ నేరాలకు



మోసపోయినట్లయితే వెంటనే 1930 సైబర్ హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల నివారణకు కృషి చేస్తామంటూ విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయిం చారు. మెదక్ అదనపు ఎస్పిఎస్ మహేందర్, కళాశాల ప్రిన్సిపాల్ వాసుదేవ్, సైబర్ క్రైమ్ డిఎస్పి సుభాష్ చంద్రబోస్, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై వ్యవసాయ పరికరాలు

రైతులు దరఖాస్తులు చేసుకోవాలి

ఏడిఏ నూతన్ కుమార్



**నారాయణఖేడ్, ఆగస్టు 26 (జనం సాక్షి)**
2025 సంవత్సరానికి రైతులకు అందించే వ్యవసాయ పరికరాలకు రైతులు దరఖాస్తు చేసుకోవాలని కె. నూతన్ కుమార్ నారాయణఖేడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు మంగళవారం తెలిపారు. నారాయణ ఖేడ్ డివిజన్‌లోని అన్ని గ్రామాల రైతులు వ్యవసాయ పరికరాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ, మహిళా ల రైతులకు 50 శాతం సబ్సిడీ, ఇతర రైతులకు 40 శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. డివిజన్‌కు మొత్తం 2295 పనిముట్లు ఉన్నాయని తెలిపారు. దరఖాస్తు దారులు దరఖాస్తు చేసుకున్న అనంతరం మండల స్థాయిలో నియమించిన కమిటీ సమక్షంలో లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కమిటీ కన్వీనర్‌గా మండల వ్యవసాయ అధికారి, సభ్యులుగా తహ సీల్దార్, ఎంపిడిఓలు వ్యవహరించనున్నారు. దరఖాస్తుకు కావాల్సిన ప్రతులు, ధరఖాస్తు ఫారం, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ట్రాక్టర్ సంబంధించిన పరికరాలకు ఆర్‌సి జిరాక్స్, బ్యాంక్ పాస్ పుస్తకం, 2 పాస్ ఫోటోలు, నెల సారానికి సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డును తప్పనిసరిగా జతపరచి సంబంధిత రైతువేదిక లోని క్లస్టర్ ఏఈఓ లేదా వ్యవసాయ అధికారి వద్ద దరఖాస్తు చేసుకోవాలి తెలిపారు.



## షాడో కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా ఎంపీ రఘునందన్ రావు

- రేవంత్ రెడ్డిని తిట్టడు, తిట్టనియ్యడు..

**సిద్దిపేట ఆగస్టు 26 (జనం సాక్షి)**
బీజేపీ ఎంపిగా రైతుల ఇబ్బందులు తీర్చాల్సిన రఘునందన్ రావు కాంగ్రెస్ పార్టీ షాడో అధికార ప్రతినిధి లెక్క సీఎం రేవంత్ రెడ్డిని తిట్టకుండా చూస్తున్నాడని సిద్దిపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య,కొండం రవీందర్ రెడ్డిలు విమర్శించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాట్లాడారు. ఎరువుల అంశంపై మంత్రుల వ్యాఖ్యలు చూస్తే ప్రభుత్వం చేతులు ఎత్తేసినట్టుగా ఉందని అన్నారు. రావాల్సిన కోటా ఎక్కడ.. మాజీ మంత్రి హరీష్ రావు ఇప్పటికే పలుసార్లు హెచ్చరించారన్నారు. ఈ సమావేశం లో ప్యాక్స్ చైర్మన్ కోల రమేష్, కౌన్సిలర్ అరవింద్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆంజనేయులు, పర్శరాములు, సీనియర్ నాయకులు పొన్నమల్ల రాములు, విద్యార్థి యువ నాయకులు యాదగిరి, ఆకుబత్తిని రాము, రవి, రమేష్, సాయి, ఇమ్రాన్, చంటి, నరేందర్ తదితరులు ఉన్నారు.

## విష్ణు ఉన్నత పాఠశాలలో వినాయక చవితి వేడుకలు




**నర్సాపూర్ ఆగస్టు 26 (జనం సాక్షి) :** నర్సాపూర్ సమీపంలోని విష్ణు పబ్లిక్ ఉన్నత పాఠశాలలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మంగళవారం వినాయక చవితి పండగ వేడుకలను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులు వినాయక ఆకృతులను చిత్రలేఖనం వేశారు. మరి కొంతమంది విద్యార్థులు ఆకులతో కాగితాలతో మట్టితో వినాయక ప్రతిమలను తయారు చేశారు. విద్యార్థులు తయారుచేసిన మట్టి వినాయకులకు విష్ణు ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి ఆధ్వర్యంలో పురోహితులు హరిచరణ్ శర్మ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విష్ణు ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన టీఎన్జీవో అధ్యక్షుడు నరేందర్

**చిన్నశంకరంపేట ఆగస్టు 26 (జనం సాక్షి) :** ఉద్యమ నాయకుడు మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మురళి మాదిగ కుటుంబాన్ని మెదక్ టీఎన్జీవో అధ్యక్షుడు నరేందర్ మంగళవారం పరామర్శించారు. ఇటీవల మురళి మాతృమూర్తి ముత్తిగళ్ల పద్మ మృతి చెందడంతో మంగళవారం దశదిన కర్మ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## విద్యార్థుల సమూహం ఆకృతి భళా



**పాపన్నపేట, ఆగస్టు 26 (జనంసాక్షి) :**
విద్యార్థులంతా కలిసి బాల గణేష్ ఆకృతిలో కూర్చొని అందరినీ ఆకట్టుకున్నారు. పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో వినాయక చవితి పండుగకు ముందస్తుగా మంగళవారం పాఠశాల ఆవరణలో గణనాయకయ.. గణదక్షాయ అనే పాటపై విద్యార్థులు నృత్యాలు చేసి సందడి చేశారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ రవీందర్ గుప్తా, కరస్పాండెంట్ నిటలాక్షప్ప, సుమన్, పిఈటి ఉపేంద్ర,కృష్ణ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి కరాటే పోటీలలో నితన్య సిరి ప్రతిభ

## ట్రోఫీతో సత్కరించిన కలెక్టర్



**మెదక్ జిల్లా బ్యూరో ఆగస్టు 26 (జనం సాక్షి):** జాతీయస్థాయిలో కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నితన్య సిరి ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం తన ఛాంబర్‌లో గెలిచిన మెడల్స్ సర్టిఫికెట్లతో సత్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణం అని అన్నారు. నితన్య సిరి మెదక్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతూ గురుకుల పాఠశాలలో కరాటే మాస్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్ బోడుప్పల్‌లో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ కాయ్ జాతీయ స్థాయి కరాటే పోటీలలో నితన్య సిరి ప్రతిభ చాటడం ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలకు గర్వకారణం అని అన్నారు. మెదక్‌కు చెందిన నితన్య సిరి కరాటేలో సీనియర్ బ్లాక్ బెల్ట్, గర్ల్స్ విభాగంలో కట, వెపన్స్ విభాగంలో గోల్డ్ మెడల్స్ సాధించి గ్రాండ్ ఛాంపియన్షిప్ ట్రోఫీ కైవసం చేసుకోవడం అంతేకాకుండా ఉత్తమ రెఫ్రీగా కూడా నితిన్య సిరిని నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ఇండి యా సీనియర్ గ్రాండ్ మాస్టర్ రవీంద్ర కుమార్ గత 8 సంవత్సరాలుగా స్థానిక కరాటే మాస్టర్ నగేష్ మల్లారి వద్ద శిక్షణ పొందినందుకు జిల్లా కలెక్టర్ ఎంతగానో వారిని ప్రశంసించారు. ఇలాంటి ఆడపిల్లలే మనకు కా వాలని కొనియాడారు. 11 బంగారు పథకాలు, అంతర్జాతీయ బంగారు పథకాలు, రెండు చాంపియన్షిప్స్ అందుకున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఇండియా సీనియర్ గ్రాండ్ మాస్టర్ రవీంద్ర కుమార్, తల్లిదండ్రులు నామ కృష్ణ- కీర్తినేత తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల రాస్తారోకో



**శివ్వంపేట ఆగస్ట్ 26 జనంసాక్షి:** వేసిన పంటలు కాపాడుకునేందుకు యూరియా కోసం తెల్లవారుజాము నుండే రైతులు, మహిళా రైతులు వందల సంఖ్యలో బారులు తీరారు. యూరియా రాదని తెలుసుకున్న రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మండల కేంద్రమైన శివ్వంపేట వ్యవసాయ సహకార సంఘం ముందు ఆందోళన చేసి, నర్సాపూర్ తూప్రాన్ ప్రధాన రహదారిపై అరగంటకు పైగా చేయడం తో రైతుల రాస్తారోకోతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. అక్కడ ఉన్న పోలీస్ సిబ్బంది ద్వారా ఈ విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ఐ మధుకర్ రెడ్డి అక్కడికి చేరుకొని అధికారులతో మాట్లాడి బుధవారం యూరియా వస్తుందని రైతులకు తెలపడంతో రైతులు రాస్తారోకోను విరమించారు. ఈ సందర్భంగా రైతులు, మహిళా రైతులు మాట్లాడుతూ సకాలంలో యూరియా వెయ్యకపోతే దిగబడితో పాటు పంట నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనులన్నీ వదులుకొని యూరియా కోసం గంటలకు కొద్ది సమయం కేటాయించి క్యూలైన్‌లో మేము పడే బాధ ప్రభుత్వ యంత్రాంగానికి కనిపించడం లేదా అనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం,అధికారులు స్పందించి యూరియా సరఫరా చేయాలని రైతులు డిమాండ్ చేశారు.

# మట్టి గణపతి పూజిద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

**- ప్రిన్సిపాల్ మాలి పటేల్ అరవింద శ్రీ**




**సంగారెడ్డి, ఆగస్టు 26 (జనం సాక్షి)** సదాశివపేట పట్టణంలోని శాంతినికేతన్ విద్యాలయంలో పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయకుడు శ్రేష్టమని విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ఆవరణ లో పాఠశాల విద్యార్థులు మట్టి గణపతులు ఎంతో చక్కగా తయారు చేశారు. విగ్నేశ్వరుని విగ్రహంలు తయారు చేసిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇచ్చారు. ప్రథమ బహుమతి అప్సా జబిన్, ద్వితీయ బహుమతి కార్తీక్, తృతీయ బహుమతి చరణ్ తేజ్ గెలుచుకున్నారు. ప్లాస్టర్ ఆఫ్ పాలిష్ తో తయారుచేసిన రంగు రంగుల విగ్రహాలను నిర్మూలిద్దాం పర్యా వరణాన్ని కాపాడుకుందాం ఆరోగ్యవంతమైన రాష్ట్రాన్ని నిర్మాణం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌడిపల్లిలో బిఆర్ఎస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
- కౌడిపల్లి గ్రామ అధ్యక్షునిగా బీస పురుషోత్తం - యూత్ అధ్యక్షునిగా మంగళపర్తి సందీప్



**కౌడిపల్లి ఆగస్టు 26, (జనంసాక్షి)** మెదక్ జిల్లా కౌడిపల్లిలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నూతన గ్రామ కమిటీ యువజన కమిటీని ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. కౌడిపల్లి గ్రామ నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా మాజీ సిడిసి చైర్మన్ దుర్గారెడ్డిని, గ్రామ అధ్యక్షులుగా బీస పురుషోత్తం, ఉపాధ్యక్షులు సిహెచ్ సంగప్ప, ప్రధాన కార్యదర్శి మాసన్న గారి హరీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

యువజన కమిటీ గౌరవ అధ్యక్షులుగా రాజీవ్ రెడ్డి, యూత్ కమిటీ అధ్యక్షులుగా మంగల్పర్తి సందీప్ కుమార్, ఉపాధ్యక్షులుగా బొట్టు మల్లికార్జున్ గౌడ్,ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.మహిళా అధ్యక్షురాలుగా గొల్ల కొమరమ్మ, ఉపాధ్యక్షురాలుగా గొర్రెశ్యామల, ఎన్నికయ్యారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వారికి శాలువాతో సత్కరించి అభినందిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వం మొండి వైఖరిని వదిలి చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అనంతరం కౌడిపల్లి మండలానికి చెందిన ఆయా గ్రామాల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు.ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల అధ్యక్షుడు సార రామ గౌడ్, కౌడిపల్లి యువ నాయకులు పోల నవీన్, మహమ్మద్ నగర్ మాజీ సర్పంచ్ మైపాల్ రెడ్డి, నాగ్సన్ పల్లి మాజీ సర్పంచ్ ఎల్లం, ఎంపీపీ రాజు నాయక్, బుజరంపేట మాజీ సర్పంచ్ నాయికోటి రాజు, కుకట్లపల్లి మాజీ సర్పంచ్ కాంతారావు, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, గొర్రె రవి, ప్రతాప్ గౌడ్, కిషోర్ గౌడ్, రవి సాగర్, తోపాటు టిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రవీణ్ రెడ్డికి డాక్టరేట్ పట్టా

**- అభినందించిన నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి**



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 26 (జనం సాక్షి):** ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందిన లింగన్న గారి ప్రవీణ్ రెడ్డిని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మంగళవారం శాలువాతో సన్మానించారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట మాధవనంద స్వామి ఆశ్రమంలో ఈ కార్యక్రమం జరిగింది. కొల్చారం మండలం ఎనగండ్ల గ్రామానికి చెందిన ప్రవీణ్ రెడ్డి ది రైతు కుటుంబం. ఉన్నత విద్యను అభ్యసించాలన్న మక్కువతో ఉస్మానియా యూనివర్సిటీలో చేరిన ప్రవీణ్ రెడ్డి ప్రభుత్వ పాలన శాస్త్రంలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ ఏకే స్టడీ ఆఫ్ జిహెచ్ఎంసి అనే అంశంపై పరిశోధన చేసి గౌరవ డాక్టరేట్ పొందారు. ఈనెల 19న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగిన 84వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ఇస్రో చైర్మన్ వి నారాయణ్ చేతుల మీదుగా డాక్టర్ పట్టా అందుకున్నారు. విషయం తెలుసుకున్న నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రవీణ్ రెడ్డిని శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఖాళీ అయిన ఎస్జిటి పోస్టులు భర్తీ చేయాలి

**- పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎన్ మల్లారెడ్డి**



**మెదక్ జిల్లా బ్యూరో, ఆగస్టు 26 (జనం సాక్షి):** టీచర్ల ప్రమోషన్స్ ప్రక్రియతో భారీగా ఖాళీలు ఏర్పడ్డ ఎస్జీటీ పోస్టులను వెంటనే డీఎస్సీ ప్రకటించి భర్తీ చేయాలని పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎన్ మల్లారెడ్డి అన్నారు. స్కూల్ అసిస్టెంట్ ఎల్ఎఫ్ఎల్ ప్రమోషన్ల ప్రక్రియతో మెదక్ జిల్లాలో సుమారుగా 200 ఎస్ జిటి పోస్టులు ఖాళీలు ఏర్పడ్డాయని, వాటిని డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని, ప్రాథమిక పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల కొరతను డీఎస్సీ ద్వారా పోస్టల్ భర్తీ చేయాలని అన్నారు. ఈ సంవత్సరమే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరగడం అభినందనీయమన్నారు.

# ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రహిత గణపతులు ప్రతిష్టిద్దాం

**ఝరాసంగం, ఆగస్టు 26 (జనం సాక్షి):** వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరు మట్టి గణపతులు ప్రతిష్టించి పర్యావరణ కాలుష్య రహిత పండుగగా నిర్వహించాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ ద్వారా శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవాలయం తరపున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మట్టి విగ్రహాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేతకి ఆలయ రికార్డ్ అసిస్టెంట్ రమేష్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణాన్ని కలుషితం చేయరాదన్నారు. మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పర్యావరణం కాపాడాల్సిన దిశగా బాధ్యతాయుతంగా పండగ నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఆలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.





## బిజెపి నాయకులు పురం మహేష్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్రావు**

**తూప్రాన్ ఆగస్టు 26 (జనం సాక్షి):** బిజెపి నాయకు లు పురం మహేష్ మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని కోరుతున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు తెలిపారు. పురం మహేష్ జన్మదిన సందర్భంగా శాలువతో సన్మానించారు. పురం మహేష్ జన్మదిన సందర్భంగా సన్మానించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక ఎన్నికలలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మెదక్ పార్లమెంట్ ఇంచార్జి రామ్మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆదేశించిన ప్రకారం తాను సమర్థవంతంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. జన్మదిన సందర్భంగా రాష్ట్ర సర్పంచ్ ఫోరం మాజీ ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజు మెదక్ పార్లమెంట్ ఇన్చార్జి రామ్మోహన్ గౌడ్ బిజెపి జిల్లా నాయకులు భాష బోయిన చంద్రశేఖర్ సత్యనారాయణ శాలువతో సన్మానించారు.

## యూరియా సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

పూర్తిగా యూరియా వస్తే రైతులకు ఎటువంటి ఇబ్బంది రాదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రులతో మాట్లాడి వెంటనే యూరియా రాష్ట్రానికి వచ్చేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకున్నారని వెల్లడించారు. కొన్ని ప్రైవేటు షాపులలో ఎక్కువ రేటుకు యూరియా విక్రయిస్తున్నట్టు తెలుస్తోందని అలాంటి షాపులు, సొసైటీలలు వెంటనే సీజ్ చేసి తగు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. యూరియా సరఫరాలో ఎటువంటి అవకతవకలు పాల్పడినా, జరిగినా, కృత్రిమ కొరత సృష్టించిన, అధిక రేటుకు విక్రయించిన వారిపై కేసులు నమోదు చేసి లైసెన్సులు రద్దు చేసి శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీలను ఆదేశించారు. వ్యవసాయ సీజన్ ముగిసే వరకు ప్రతి ఎరువుల దుకాణం, పీఏసీఎస్, ఆగ్రో సేవా కేంద్రాల వద్ద ఒక్కొక్క అధికారిని నియమించి పర్యవేక్షించే బాధ్యతలు అప్పగించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. యూరియా ఇండెంట్ ఎంత వచ్చింది స్టాక్ లభ్యత ఎంత ఉంది, ఎంత సరఫరా చేశారు తదితర విషయాలపై పక్కాగా మానిటర్ చేయాలని సూచించారు. ఎరువులు, విత్తనాలు విక్రయిస్తున్న ప్రైవేట్ డీలర్లతో, శాసన సభ్యులతో జిల్లా కలెక్టర్‌లు సమావేశం నిర్వహించి వారికి యూరియా సరఫరాపై తగు ఆదేశాలు జారీ చేయాలని పేర్కొన్నారు. మండల కేంద్రం నుంచి అవసరమున్న గ్రామాలకు యూరియాను సరఫరా చేసే అవకాశం ఏమైన ఉందా.. అనే అంశాన్ని జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు పరిశీలించాలని కోరారు. ప్రయోగాత్మకంగా చేపట్టి సమస్యను అదిగమించేం దుకు అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు. నానో యూరియా వాడకం ప్రయోజనాలు గురించి కూడా రైతులకు వివరించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. రైతులకు అవగాహన ఉండే విధంగా జిల్లాలో యూరియా సరఫరాపై సమాచారాన్ని మీడియా సమావేశాల ద్వారా వివరించాలని తెలిపారు. ఉమ్మడ జిల్లా కలెక్టర్‌లు, ఎస్పీలు, జిల్లా వ్యవసాయశాఖ అదికారులు ఎమ్మెల్యేలు మదుసుదన్‌రెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, మేగారెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణా, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, చిట్టెం పర్ణికారెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, రాజేష్ రెడ్డి, డి.సి.సి.బి చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

## రాఖీ కట్టడానికి వెళ్లి మహిళ అదృశ్యం

**రేవల్లి, ఆగస్టు 26 (జనంసాక్షి)**



ఏదుల మండల కేంద్రానికి చెందిన దేవర చంద్రకళ భర్త దేవర రాముడు, వీరికి 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కూతుళ్లు, ఒక కొడుకు సంతానం కలరు. చంద్రకళ తేదీ 07-08-2025 రోజున ఉదయం 11 గంటలకు హైదరాబాదులో గల తన అన్నలకు రాఖీ కట్టి వస్తానని ఇంట్లో నుంచి వెళ్ళింది. తేదీ 13-8-2025 రోజున భర్త రాముడు తన అత్తకు ఫోన్ చేసి భార్యను ఏదులకు గ్రామానికి పంపమని అడగగా, చంద్రకళ హైదరాబాద్ కు రాలేదని చెప్పారు. దీంతో రాముడు తన బంధువులను, చుట్టుపక్కల గ్రామాలలో వెతకాగా తన భార్య ఆచూకీ లభించలేదు. దీంతో బుధవారం గోపాల్ పేట్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు గోపాల్ పేట్ ఎస్ ఐ నరేష్ కుమార్ తెలిపారు.

## అశోక్ సాదులను సన్మానించిన మెదక్ ఎంపీ

**శివ్వంపేట ఆగస్ట్ 26 జనంసాక్షి:**
నూతనంగా బీజేపీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన అశోక్ సాధుల మొదటగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావును, బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం రఘునందన్ రావు అశోక్ సాదులను పూలమాల వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లాలో భారతీయ జనతాపార్టీని బలోపేతం చేయాలని త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి



గ్రామంలో భారతీయ జనతాపార్టీ జెండాను ఎగరవేయాలని ఆయన శ్రేణులకు పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా కార్యదర్శి ఎన్నికైన అశోక్ సాదుల మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని, నాకు బాధ్యతను అప్పజెప్పిన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు, మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు, జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నానన్నారు. నూతన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్, సంఘసాని సురేష్, రంజిత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బుచ్చేష్ యాదవ్, నారాయణ రెడ్డి, రాజేందర్, శంకర్ గౌడ్, జిల్లా కార్యదర్శిలు భిక్షపతి, సత్యనారాయణ, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, సోషల్ మీడియా ఇంచార్జ్ సంగీత, కార్యాలయ కార్యదర్శి సాయి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రమేష్ యాదవ్, మండల అధ్యక్షుడు నీలి నాగేష్,నాయకులు నర్సారెడ్డి పాల్గొన్నారు.


## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన సీవీఆర్



**శివ్వంపేట ఆగస్ట్ 26 జనంసాక్షి:**
సంపాదనలో కొంత భాగాన్ని ఇతోది క సహాయంగా బాధిత కుటుంబాలకు అందజేయడం గొప్ప విషయమని కొంతన్ పల్లి గ్రామస్తులు పేర్కొన్నారు. మండల పరిధిలోని కొంతాన్ పల్లి గ్రామానికి చెందిన ఆకుల పెద్ద వెంకటేష్ అత్తమ్మ ఆకుల సక్కుబాయి మంగళవారం ఉదయం మరణించారు. గ్రామస్తులు ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న ఆపద్బాంధవుడు స్థానిక పాక్స్ చైర్మన్ చింతల వెంకట్ రాంరెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి, తన సొంత డబ్బులు 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల శ్రీనివాస్, ఆకుల నరేందర్, ఆకుల శ్రీకాంత్, ఆకుల రాజు, ఎర్రబోయిన గోపాల్, రావెల్లి యాదగిరి, చెల్లి సత్తి, ఆకుల గణేష్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## కోనాపూర్ వద్ద మంజీరలో మృతదేహం

**కొల్చారం, ఆగస్టు 25 జనం సాక్షి**



గత వారం రోజుల క్రితం ఏనగండ్ల చేపల వేటకు వెళ్లి గల్లంతైన గ్రామానికి చెందిన విష బోయిన దుర్గేష్ (30) మృతదేహం మంగళవారం కొల్చారం మండలం కోనాపూర్ శివారులో మంజీరా నదిలో లభించింది. కొల్చారం ఎస్సై మొహమ్మద్ మోయుముద్దీన్, మృతుని బంధువుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఎనగండ్ల గ్రామానికి చెందిన దుర్గేష్ (30) వారం రోజుల క్రితం గ్రామ శివారులో చేపల వేటకు వెళ్లి మంజీరా నదిలో మృతుని బంధువులు గ్రామస్తులు మంజీరాలో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. మంగళవారం ఉదయం కోనాపూర్ గ్రామానికి రైతులు మంజీరా సమీపంలోని పొలాల వద్దకు వెళ్లగా మంజీరా నదిలో కోనాపూర్ వైపు నుండి టేక్మాల్ మండలం కోరంపల్లి వైపు మా మంజీరాలు కాలినడకన వెళ్లే దారి సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం వెంటనే కొల్చారం పోలీసులకు సమాచారం గత వారం రోజుల క్రితం మంజీరా లో గల్లంతయిన దుర్గేష్ కుటుంబ సభ్యులకు పోలీసులు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని దుర్గేశ్ మృతదేహంగా గుర్తించారు. మృతునికి భార్య శైలజ ఇద్దరు కుమారులు వృద్ధులైన తల్లిదండ్రులు చంద్రయ్య దుర్గం పల్లి ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతుని తండ్రి చంద్రయ్య ఫిర్యాదు మేరకు కొల్చారం ఎస్సై కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం శవాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## లక్ష్మారెడ్డి ఎందుకు అసమర్థుడో ఆధారాలు చూపుతా...

**అసమర్థుడు అన్నది లక్ష్మారెడ్డి కి నేనిచ్చిన బిరుదు..**

**అన్ని ప్రశ్నలకు జవాబులు చెబుతా..**

**లక్ష్మారెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి..**

**ముడా నిధులపై తాను చేసిన ఆరోపణకు ఆధారం చూపిన ఎమ్మెల్యే**

**నవాబ్ పేట్, ఆగస్టు 26 (జనంసాక్షి):**



అసమర్థుడు అన్నది మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి కి తాను ఇచ్చిన బిరుదు అని, ఆయనను తాను ఎందుకు అసమర్థుడని అంటున్నానో దానికి తగిన ఆధారాలు చూపుతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. లక్ష్మారెడ్డి లేవనెత్తిన అన్ని ప్రశ్నలకూ తాను త్వరలోనే జవాబు చెబుతానని అన్నారు. ముడా ద్వారా జడ్చర్లకు రావాల్సిన నిధులను మహబూబ్ నగర్ కు వాడుకోవడానికి చేసిన తీర్మానంపై లక్ష్మారెడ్డి సంతకం చేసిన తీర్మానం ప్రతిని ఆయన తాను పాల్గొన్న నవాబుపేట సభలో ప్రజలకు చూపించారు. ఈ నేపథ్యంలో మంగళవారం నవాబుపేట మండల కేంద్రంలోని నిర్వహించిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో అనిరుధ్ రెడ్డి ఈ అంశంపై స్పందించారు. త్వరలోనే ప్రజాహిత పాదయాత్ర - 2ను మొదలుపెట్టి, దాని ద్వారా ప్రతి గ్రామంలోకి వచ్చి ప్రజల సమస్యలు తెలుసుకుంటానని అనిరుధ్ రెడ్డి ప్రకటించారు. లబ్దిదారులకు ప్రొసీడింగ్ లను, 28 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేసారు. ఎమ్మార్వో, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఖిల్లాలో సమీకృత కూరగాయల మార్కెట్

కోటి 90 లక్షల తో నిర్మాణ పనులు చేపట్టమని ఇప్పటికే కోటి ఇరవై లక్షలు నిధులను విడుదల చేశామని అన్నారు. కూరగాయలు అమ్ముకునే వారికి ఇక రోడ్లపై కూరగాయలు అమ్మే బాధ పోతుందన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి పని చెయ్యాలని మన అభ్యర్థులను అత్యధిక ఓట్ల మెజారిటీ గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారఖ్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ కలెక్టర్ కిమ్య నాయక్,మార్కెట్ కమిటీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సాయి చరణ్ రెడ్డి, సింగల్ విండో చెర్మన్ ,మురళీధర్ రెడ్డి,వైస్ చెర్మన్ క్యామ రాజు,జిల్లా మార్కెట్ కమిటీ డైరక్టర్స్ శ్యామ్ సుందర్,రాములు నాయక్,తహశీల్దర్ సుగుణ,డీ టి, లక్ష్మి కాంత్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు విజయ్ కుమార్,ఆగారం ప్రకాష్, వెంకట్రావు,రవి నాయక్,దేవుజ నాయక్,ప్రభాకర్ రెడ్డి,విజయ లక్ష్మి,లింగ స్వామి,తదితరులు పాల్గొన్నారు.

